నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
శనివారం | అక్టోబర్ 26, 2024 | www.navatelangana.com

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

రాష్ట్రంలో సమగ్ర కులగణన సర్వేను వేగవంతం చేసి బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు.. శుక్రవారం ఆయన బీసీ కమీషన్ చైర్మెన్ నిరంజన్‌ను హైద్రాబాద్‌లో కలిసి వినతిపత్రం అందచేసి మాట్లాడారు. సమగ్ర కులగణనకు తక్షణమే ప్రశ్నావళిని రూపొందించి మార్గదర్శకాలను విడుదల చేసి వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులను లెక్కించాలని కోరారు. బీసీ కమీషన్ ఈనెల 28 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో బీసీ కులాల అధ్యయనం కోసం చేపట్టనున్న జిల్లాల పర్యటన సందర్భంగా బీసీ కుల సంఘాలు మద్దతు తెలుపుతున్నాయన్నారు. కార్యక్రమంలో అయిలి వెంకన్నగౌడ్, దుర్గయ్య, మణిమంజరి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

అంబుజా సిమెంట్ పరిశ్రమ అనుమతులు నిలిపివేయాలి

నవతెలంగాణ-చిట్యాల

రామన్నపేట మండలం కొమ్మాయిగూడంలో ఏర్పాటు చేయబోయే అంబుజా సిమెంట్ పరిశ్రమ అనుమతులు నిలిపివేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి కూనూరు గణేష్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రాణంతక విశపూరితమైన పరిశ్రమకు అధికారులు అనుమతులు ఇవ్వకూడదని, చిట్యాల మండలంలో పెద్ద కాపర్తి, వెలిమినేడు తో పాటు దాదాపు దాని ప్రభావం మూడు మండలాలపై పడుతుందని పేర్కొన్నారు. ఈ నెల 23న జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పరిశ్రమకు వ్యతిరేకంగా మద్దతు తెలిపారని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన పెంచాలి

- ప్రతి ఏఈఓ 150 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగయ్యేలా చూడాలి
- నవంబర్ 10 లోపు ప్రక్రియ పూర్తి కావాలి
- కలెక్టర్ నారాయణ రెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులకు అవగాహన పెంచి ,నవంబర్ 10 లోపు ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తన పరిధిలో కనీసం 150 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటలు పెంచేందుకు రైతులను గుర్తించి డీడీలు చెల్లించేలా చూడాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో ఆయిల్ పామ్ తోటల పెంపకం పై మండల వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యాన అధికారులు, మైక్రో ఇరిగేషన్ జిల్లా కోఆర్డినేటర్లు, పతంజలి ఫుడ్ ఫీల్డ్ స్టాఫ్‌కు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటలను పెంచడం రైతులకు ఒక మంచి అవకాశం అని, ఈ పంటలు వేసిన రైతులు ఎట్టి పరిస్థితుల్లో నష్టపోయేది ఉండదని తెలిపారు. పంట వచ్చిన తర్వాత కొంటారో లేదో అన్న అనుమానం అవసరం లేదని, ప్రభుత్వం ముందే ఆయిల్ ఫామ్ తోటలు పండించిన రైతులతో ఒప్పందం కుదుర్చుకొని,ధరను సైతం ప్రభుత్వమే నిర్ణయిస్తుందని తెలిపారు. ఇప్పటికే నల్గొండ జిల్లాలో 10వేల ఎకరాల్లో సాగు చేశారని తెలిపారు. మరో 15వేల ఎకరాల్లో అయిల్‌ఫామ్ సాగు చేస్తే సంక్రాంతి నాటికి జిల్లాలో ఆయిల్ ఫామ్ కంపెనీ ఎక్కడ పెట్టాలో ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ నెల 26 తర్వాత ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా సన్నధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్‌ను నిజమైన రైతులకే అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జనవరి 1 నుండి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా చేయనున్నట్లు తెలిపారు. అందువల్ల సన్నధాన్యాలకు ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అందులో వెరైటీల వారిగా సన్నధాన్యాన్ని కొనాలన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు, పత్తి రైతులకు తక్షణమే వారి అకౌంట్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రుణమాఫీ విషయంలో వ్యవసాయ అధికారులు బాగా పనిచేయడం పట్ల ఆయన అభినందిస్తూ ఇంకా రుణమాఫీ కావలసిన రైతులకు రుణ మాఫీ అయ్యేవరకు జాగ్రత్తగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి సాయిబాబా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్,.ట్రైనర్ సుబ్బారావు ,తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 4న బీసీ కమిషన్ బృందం రాక

నవంబర్ 4వ తేదీన బీసీ కమిషన్ బృందం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వస్తున్నట్లు కలెక్టర్ నారాయణ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ కమిషన్ బృందం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని కులాల (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ) సంచార జాతుల సామాజిక, రాజకీయ, ఆర్థిక విశ్లేషణ చేస్తారని పేర్కొన్నారు. కావున సూచించిన తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల వారు, ప్రజా ప్రతినిధులు, ఆసక్తికలవారు తమ అభిప్రాయాలను వ్రాత పూర్వకముగా బిసి కమీషన్ బృందానికి అందజేయవచ్చు అని తెలిపారు. అభ్యర్థనతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన పార్మాట్ ను పూరించి 6 సెట్లను నల్గొండ కలెక్టరేట్‌లోబీసీ కమిషన్ బృందానికి అందజేయాలని పేర్కొన్నారు. వారి వాదనలకు మద్దతుగా సాక్ష్యాలను జత చేయాలని తెలిపారు.

పంట నష్టపరిహారం ఎకరాకు రూ.30వేలు ఇవ్వాలి

- పంట పొలాలను పరిశీలించిన జూలకంటి



నవతెలంగాణ-మిర్యాలగూడ

పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేల పరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. శుక్రవారం దామరచర్ల మండలంలోని కేజిఆర్ కాలనీ, దిలావర్ పూర్ గ్రామాలతో పాటు గ్రామాల్లో అకాల వర్షంతో నేలకొరిగిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి సాగు చేసుకున్న రైతులకు అకాల వర్షాలు నిండా ముంచాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు నష్టపోవాల్సి వచ్చిందన్నారు. వ్యవసాయ,రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నష్టపోయిన పంటల వివరాలను సేకరించి ఎకరాకు రూ. 30వేలు పరిహారమిచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. పంటల బీమా పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకొని ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారు మల్లేశ్, జిల్లా నాయకులు వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, మండల నాయకులు కోటిరెడ్డి, దయానంద్, మట్టయ్య, రైతులు పీక్య, శేఖర్ రెడ్డి, వాగ్య ,హన్మ, చిన్య, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- అధికారులతో కలిసి పంటపొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే బీఎల్ఆర్



నవతెలంగాణ-మిర్యాలగూడ

అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను గుర్తించి ఆదుకుంటామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ, దామరచర్ల మండలాలలోని పలు గ్రామాలలో అకాల వర్షం కారణంగా నేలకొరిగిన పంట పొలాలను పరిశీలించారు. రైతులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నష్టపోయిన పంటల వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి నివేదిక అందించి నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రైతులకు అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఎవరు అధైర్యపడవద్దని నష్టపరిహారం అందించి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , రైతులు పాల్గొన్నారు.

శిఖం భూమిని పరిశీలించిన సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణం తాల్లగడ్డ అప్పలమ్మ చెరువు శిఖం భూమిని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ శుక్రవారం పరిశీలించారు. సర్వే నంబర్ 60, 66లోని 3.14 ఎకరాల శిఖం భూమిని కొంత మంది ఆక్రమించారని, గతంలో ఆక్రమించి నిర్మాణాలు చేసిన వాటిని తొలగించగా మళ్లీ నిర్మించిన భవనాలపై పలువురు పలు సార్లు జిల్లా కలెక్టర్, గతంలో ఆర్డీఓలకు, ప్రస్తుత సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు, అక్రమార్కులపై తీసుకోవాలని కోరారు. దీంతో స్పందించిన ఆయన భూమిని పరిశీలించారు. త్వరలో శిఖం భూమిని సర్వే చేయించాలని హద్దులు నిర్ణయించి రాళ్ల పాతాలని తహసిల్దార్ ఎస్.హరిబాబుకు ఆదేశించారు. ఆయన వెంట ఆర్ఐలు సత్యనారాయణ, టీ. రామకృష్ణ, సర్వేయర్ ఎండీ. ఖాద్రీ ఉన్నారు.

న్యాయ వ్యవస్థపై కేంద్రం జోక్యం తగదు

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ-చిట్యాల

న్యాయ వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వ జోక్యం తగదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నేరెడ గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ గ్రామ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. దేశంలో మతపరమైన కార్యక్రమాలు పెరిగి, లౌకిక, ప్రజాస్వామ్య శక్తుల పై దాడులు దౌర్జన్యాలు, నిర్బంధాలు ఘననీయంగా పెరిగాయన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ పీఠికలో పొందుపర్చిన సెక్యులర్, సోషలిస్టు పదాలను తొలగించాలనే యోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన పాలకులు ప్రజలపై పన్నుల భారాలు మోపడానికి పోటీపడుతున్నారని విమర్శించారు. ఒకే దేశం, ఒకే భాష, ఒకే ఎన్నిక అనే నినాదంతో జమిలీ ఎన్నికలు నిర్వహించాలనే కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఆయన తప్పు పట్టారు.మహాసభ ప్రారంభ సూచకంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను సీనియర్ నాయకులు వడ్డెపల్లి ఎల్లయ్య ఆవిష్కరించారు. పిల్లలమర్రి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు కల్లూరి కుమారస్వామి, మాజీ సర్పంచ్ వడ్డెపల్లి ఎల్లయ్య, నాయకులు కందగట్ల గణేష్,సంకోజు నర్సింహా చారి, ఈశ్వరయ్య చారి, బిక్షం, దూడల యాదయ్య మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) గట్టుప్పల్ మండల కార్యదర్శిగా మల్లేశం

నవతెలంగాణ-చండూరు



సీపీఐ(ఎం) గట్టుప్పల్ మండల కార్యదర్శిగా కర్నాటి మల్లేశం రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 15 మందితో మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా చాపల మారయ్య, కర్నాటి సుధాకర్, కక్కునూరి నగేష్, కర్నాటి వెంకటేశం, ఖమ్మం రాములు ,ఖమ్మం రాములమ్మ, బొట్ట శివ కుమార్, పగిళ్ల శ్రీనివాస్ ,అచ్చిన శ్రీనివాస్ ,వల్లూరి శ్రీశైలం, టేకుమట్ల కృష్ణ, పర్స గూని యాదగిరి, రావుల నరసింహ, రాచమల్ల వెంక రెడ్డి ,ప్రత్యేక ఆహ్వానితునిగా టి.గోపాల్ రెడ్డిలను ఎన్నుకున్నారు. అనంతరం పలుతీర్మానాలు చేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలి, పోలీస్ స్టేషన్ పూర్తి అథారిటీ ఇచ్చి అన్ని కార్యాలలో ఓపెన్ చేయాలని, గట్టుప్పల ఫార్మా కంపెనీ పోరాటం, మండల వ్యాప్తంగా ఉన్న లింకు రోడ్లు పూర్తి చేయాలని పలు తీర్మానాలు చేశారు.

తీన్మార్ మల్లన్నను కలిసిన కొప్పుల లక్ష్మణ్

నవతెలంగాణ-శాలిగౌరారం

శాసనసమండలి సభ్యులు తీన్మార్ మల్లన్నను క్యూ న్యూస్ కార్యాలయంలో శుక్రవారం శాలిగౌరారం మండల ఎన్ఎస్‌యుఐ కార్యవర్గ సభ్యులు కొప్పుల లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యల కోసం నిరంతరం ప్రజా పోరాటాలు చేయాలని లక్ష్మణ్‌కి సూచించారు.

గీత కార్మిక సొసైటీ అధ్యక్షునిగా రఘు

నవతెలంగాణ-హాలియా

గీత కార్మిక సొసైటీ మున్సిపాలిటీ అధ్యక్షునిగా కొమ్మనబోయిన రఘుగౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవల హాలియాలో నిర్వహించిన సమావేశంలో మున్సిపాలిటీ గీత కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పానుగుండ్ల సైదయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శిగా బల్మూరు శ్రీశైలంగౌడ్, డైరెక్టర్లుగా పులి సైదయ్యగౌడ్, పానుగుండ్ల వెంకన్నగౌడ్, కాకునూరి శేఖర్ గౌడ్, చింతపల్లి వెంకటయ్యగౌడ్, లింగాల రాంబాబుగౌడ్, తిరుమణి యాదగిరిగౌడ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రఘు మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల కోసం పోరాటం చేస్తానన్నారు.

గురుకుల పాఠశాలకు చేయూత

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండలంలోని శ్రీనివాస్‌నగర్ గురుకుల పాఠశాలకు మాజీ సర్పంచ్ భోగవెల్లి వెంకటరమణచౌదరి భోగవెల్లి సునీత మెమోరియల్ ఫౌండేషన్ ద్వారా చేయూతనందించారు. శుక్రవారం పాఠశాలకు రూ.2లక్షల విలువైన టేబుల్స్, చైర్స్ రాక్స్‌తోపాటు రూ.లక్ష విలువైన స్టడీ మెటిరియల్స్‌ను, పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌సీవో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు భోగవెల్లి వెంకటరమణచౌదరిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించాలని దీక్ష

నవతెలంగాణ-చండూరు

మండల కేంద్రంలో గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్, యంగ్ ఇండియన్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించాలని కోరుతూ సామాజిక ఉద్యమ నేత మహేష్‌గాడ్సే శుక్రవారం చౌరస్తాలో ప్లకార్డులతో దీక్ష చేపట్టారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ గాడ్సే మాట్లాడుతూ...ఎన్నికల సందర్భంలో నామినేషన్ వేయడానికి పనికివచ్చే చండూరులో ఎందుకు చదువుకోవడానికి ప్రభుత్వం విద్యా సంస్థలు లేవని ప్రశ్నించారు. మునుగోడు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ మోడల్ స్కూల్ ఉన్నాయని, చండూరులో ఎందుకు లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కనీసం మోడల్ స్కూల్ వచ్చేలా చొరవ చూపాలని కోరారు.

అంబానీ, ఆదానీల ఆస్తులను పెంచడమే బీజేపీ లక్ష్యం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుల తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-నల్గొండ ప్రాంతీయ ప్రతినిధి

అంబానీ, ఆదానీల ఆదాయం, ఆస్తులను పెంచడమే బీజేపీ లక్ష్యమని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. శుక్రవారం నార్కట్‌పల్లి మండలం ఔరవాణి గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ 18వ మహాసభ నీరుడు కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ముప్పిడి లింగయ్య సీనియర్ నాయకులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మోడీ దేశానికి కీర్తి ప్రతిష్ట ఏం చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటుధర ప్రకటించాలన్నారు. వ్యవసాయ రంగంలో రూ.60 లక్షల కోట్ల ఆదాయం మోడీ ప్రభుత్వం అకౌంట్లో ఉందన్నారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 370 రోజులు రైతులు ఢిల్లీలో ధర్నా నిర్వహించారని ఆ పోరాటంలో రైతులు 700 మంది మరణించారని ,ఆ పోరాటంలో రైతులు విజయం సాధించారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 80 కార్మిక చట్టాలను రద్దు చేశారని రద్దు చేయడం వలన కార్మికులకు పూర్తిగా నష్టం జరుగుతుందని యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు ఇవ్వలేదన్నారు. దేశంలో హిందూ,ముస్లింల మధ్యన చిచ్చు పెడుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపై మహిళలపై దాడులు పెరిగాయన్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానం పెడరల్ రాజ్యాంగ విరుద్ధమన్నారు. జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో 6 గ్యారంటీల్ని అమలు చేస్తామని హామీ ఇచిందన్నారు. కానీ ఇంతవరకు రైతు భరోసా విడుదల కాలేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు రాలేదన్నారు. రైతు రుణమాఫీకి సంబంధించి గ్రామంలో 800 మంది తీసుకుంటే 200 మందికే మాఫీజరిగిందన్నారు. ఇంకా 600 మంది రైతులకు మాఫీ జరగాల్సిన అవసరముందన్నారు.గ్రామంలో లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కమిటీ ఎన్నుకున్నారు. నూతన కార్యదర్శిగా కల్లూరి కంఠమహేశ్వరం సహాయ కార్యదర్శిగా నాగచారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, సీనియర్ నాయకులు యాదగిరి రెడ్డి ,శాఖ సభ్యులు పాల్గొన్నారు.

చింతపల్లిలో పర్యటించిన ట్రైనీ ఐఏఎస్ బృందం

నవతెలంగాణ-చింతపల్లి



మండల కేంద్రంలో శుక్రవారం ట్రైనీ ఐఏఎస్ బృందం మహిళా సంఘాలతో సమావేశమయ్యారు. వారికి సంబంధించిన సమాచారం సేకరించారు. గ్రామంలోని వ్యాపారులు తయారు చేసే తినుబండారాలను తనిఖీ చేశారు. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని స్వయం ఉపాధి అవకాశాలు పొందుతున్న మహిళ ఇండ్లకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. గ్రామాల్లో మంచినీటి సరఫరా, మిషన్ భగీరథ అమలు తీరును అడిగి తెలుకున్నారు. గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల్లో కూడా పౌష్టికారాన్ని నాణ్యతగా ఇస్తున్నారా లేదా వివరాలు తెలుసుకున్నారు. శిక్షణ ఏఐఎస్ అధికారుల బృందానికి మండల అధికారులు స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత. ఏపీఎం విజయలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ శేఖర్, మిషన్ భగీతర ఎఈ లింగం, పంచాయతీ కార్యదర్శులు కవిత, సీసీ శ్రీరాములు, వీటికే మేమనూల పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలో ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-శాలిగౌరారం



మండలంలోని రామగిరి గ్రామపంచాయతీని శుక్రవారం మండల స్పెషల్ ఆఫీసర్ చరిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీకి సంబంధించిన రెవెన్యూ ప్లాంటేషన్, అంగన్వాడీ కేంద్రం, వైకుంఠధామం, కంపోస్ట్ షెడ్, నర్సరీసైట్, పల్లె ప్రకృతివనాలను సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పారిశుధ్యం పనులు పరిశీలించి గ్రామం మొత్తం పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో రికార్డులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గార్లపాటి జ్యోతి, మండల పంచాయతీ అధికారి అల్లూరి పద్మ, ఉపాధి హామీ ఏపీవో జంగమ్మ ఈసీ, టీఏలు, పంచాయతీ కార్యదర్శి, ఎఫ్ఏ, అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్, వీఏఓ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చితపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ

- మీట్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరణ
- మండల స్థాయిలోనే పరిష్కరించే దిశగా చర్యలు : ఎస్పీ



నవతెలంగాణ-చింతపల్లి

దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని చింతపల్లి పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ఎస్పీ శరత్‌చంద్ర పవార్ సందర్శించారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు, పరిసరాలు, స్థితిగతులు గురించి ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్, స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్‌హెచ్ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో మీట్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్పీ ఫిర్యాదారులతో ముఖాముఖి మాట్లాడి, పరిశీలించి సత్వర పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. మారుమూల గ్రామాల్లోని ప్రజలు జిల్లా కేంద్రానికి రాలేక ఇబ్బందులు పడుతున్నారని దీని కోసం ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను పరిస్కరించడమే ధ్యేయంగా ఈ ప్రోగాం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డీఎస్పీ గిరిబాబు, సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ యాదయ్య , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సాయి సన్నిధిలో ఎస్పీ శరత్ చంద్ర పవార్

మండలంలో స్థానిక పోలీస్ స్టేషన్లో డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి వచ్చిన ఎస్పీ శరత్‌చంద్రపవార్ శుక్రవారం స్థానిక సాయి మందిరంలో బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయ ట్రస్ట్ చైర్మెన్ మంచి కంటి ధనంజయ, కమిటీ సభ్యులు, వారిని సాదరంగా ఆహ్వానించారు. వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఎస్పీని ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గోశాలను సందర్శించి గోవులకు గడ్డిని వేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డీఎస్పీ గిరిబాబు,నాంపల్లి సిఐ నవీన్ కుమార్ చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య, ఆలయ కమిటీ చైర్మెన్ మంచి కంటి ధనంజయ, కోశాధికారి ఊరే కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కోమిరిశెట్టి వెంకటయ్య, తడక మళ్ల శ్రీనివాస్, కుంభం పుల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతునూ ఆదుకుంటాం

- ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి



నవతెలంగాణ-నిడమనూరు

అకాల వర్షానికి పంట దెబ్బతిన్న ప్రతి రైతునూ ఆదుకుంటామని ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గుటుకగూడెం, ముప్పారం గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న వ్యవసాయ పంట పొలాలను ఆయన పరిశీలించి రైతులను ఓదార్చి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని, పంట నష్ట పరిహారం ప్రభుత్వం నుండి వచ్చేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ అంకతి సత్యం, నందికొండ మట్టారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ నూకల వెంకట్ రెడ్డి, బొల్లం శ్రీనివాస్ యాదవ్, మాజీ దేవాలయ చైర్మెన్ మేరెడ్డి వెంకట రమణ, మండల మాజీ యూత్ అధ్యక్షులు పగిళ్ల శివ, అలంపల్లి క్రిష్ణ, మైసయ్య, తరి నర్సింహా, కోట్ల సైదయ్య, బొల్లెంపల్లి కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి

- కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు సీపీఐ(ఎం) హితువు



నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్గొండ నియోజకవర్గా ప్రజా సమస్యల పరిష్కారానికి దృష్టి పెట్టకుండా కాంగ్రెస్ ,బీఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ కాలం వెళ్లబుచ్చుతున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లగొండ నియోజక వర్గం అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రజా సమస్యల పరిష్కారం గురించి ఆలోచించకుండా కాంగ్రెస్ , బీఆర్ఎస్ లు తిట్ల పురాణం తోటి ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాయన్నారు. 1997 లో నంద్యాల నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో సందెనపల్లిలో గొర్రెల మేకలు అమ్ముకోవడానికి సంత , ఆయుర్వేద మొక్కల ప్లాంటేషన్ కోసం కొనుగోలు చేశారన్నారు. ఆ భూమిని కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలిచిన తర్వాత అది డంపింగ్ యార్డ్‌గా మార్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. దాని నుండి వచ్చే కాలుష్యాన్ని నివారించడానికి శాస్త్రీయ పద్ధతి ఆలోచించాల్సిన అవసరముందన్నారు.. 2004-05లో కాంగ్రెస్ ఎమ్మెల్యే, చైర్మెన్ ఆ స్థలాన్ని డంపింగ్ యార్డ్‌గా మార్చి ఇప్పుడు వారే తప్పుడు కూతలు కూస్తున్నారన్నారు. అప్పుడు ఆ భూమిని దేనికి కొనుగోలు చేశారనేది తహసీల్దార్ ఆఫీస్‌లో రికార్డ్స్ ఉంటాయి పరిశీలించుకోవాలన్నారు. సీపీఐ(ఎం) ఒకసారి ఎమ్మెల్యే గెలిచి నల్గొండ నియోజకవర్గంలో విద్య, వైద్యం రవాణా మంచినీటి ట్యాంకుల నిర్మాణాలకు ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారని, సుమారు 5 వేల మందికి ఇండ్లు , ఇండ్ల స్థలాలు ఇప్పించారని పేర్కొన్నారు. 30 ఏండ్లుగా కాంగ్రెస్ ,బీఆర్ఎస్ పార్టీలు ఎక్కడా ఎకరం భూమి కొనుగోలు చేసి పేదల ఇండ్ల కోసం పంపిణీ చేసిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. 14 కోట్ల నిధులతో ఉదయ సముద్రాన్ని మంచినీటి చెరువుగా మార్చి జిల్లా ఫ్లోరిన్ రైతు ప్రాంతంగా ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. పట్టణ నడిబొడ్డులో ఉన్న ప్రకాశం బజార్ 220 దుకాణాలను అమ్ముకోవడం కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఒకే నిర్ణయంతో ఉన్నాయన్నారు .2007లో పట్టణంలో కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నేటికీ పూర్తి కాలేదన్నారు. కొత్త ప్రాంతాలకు విస్తరణ పేరుతో మరో వంద కోట్లు పనులు చేపడుతున్న అది ప్రజా ఉపయోగం లేదన్నారు. ఒకరిపై ఒకరు విమర్శలు మానుకొని పట్టణ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు . ఈ సమావేశంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ , పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ,అద్దంకి నర్సింహ, మారగోని నగేష్, కోట్ల అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి

- ఎస్ఐ ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-మునగాల

రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని ఎస్.ఐ.ప్రవీ ణ్ కుమార్ తెలిపారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.అమరవీరుల సంస్మరణ దినో త్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ హెడ్ కోటర్స్ లో మెగా ర క్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.మునగాల మండల కేం ద్రంతో పాటు మండల ప్రజలు ప రిసర గ్రామాల యువత రక్తదాన శిబిరం లో పాల్గొని విజయవతం చేయాలని కోరారు.ఇప్పటికే పోలీ స్ కళాబృదం ద్వారా రక్తదాన శిబి రం పై ప్రజలకు, యువతకు కళా రూపాల ద్వార అవగాహన కల్పి స్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

పలు కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-తిరుమలగిరి



మండల పరిధిలో మాలిపురం గ్రామంలోని వట్టిపల్లి పరుశురాం మరియు తొండ గ్రామంలోని నెమరుగొమ్ముల రజితలు ఇటీవల మరణించారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే మందుల సామేలు వారి ఇరువురి కుటుంబాల వద్దకు వెళ్లి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్, నాయకులు ధరావత్ జుమ్మిలాల్, కందుకూరి అంబేద్కర్, పేరాల వీరేష్,పత్తేపురం సుధాకర్,శాతవాహనరావు, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ ధాన్యానికి ఆసక్తి చూపని రైస్ మిల్లర్లు

- గిట్టుబాటు గాని కస్టం మిల్లింగ్ చార్జీలు
- అధిక ట్రాన్స్పోర్ట్ చార్జీలు, ఇతర సమస్యలతో మిల్లర్ల విముఖత

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రైస్ మిల్లర్లకు కేటాయించే సీఎంఆర్ రైస్ ధాన్యం తీసుకోవడానికి మిల్లర్లు ఆసక్తి చూపటం లేదు. అయినప్పటికీ గత పరిస్థితులను చూస్తే అధికారులు ఆయా మిల్లుల సామర్థ్యాన్ని బట్టి బలవంతంగా మిల్లులకు ధాన్యం కేటాయింపులు చేస్తున్నారనే విమర్శలూ ఉన్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో దాన్యం తీసుకోవటానికి అయిష్టంగానే రైస్ మిల్లర్లు గత్యంతరం లేక ఒప్పుకుంటున్నారు. దీనికి ప్రధాన కారణం ప్రతి సంవత్సరం సీఎంఆర్ ధాన్యం బియ్యంగా మార్చిన రైస్ మిల్లులకు చెల్లించాల్సిన కస్టం మిల్లింగ్ చార్జీలు అతి తక్కువగా ఉండటం. అదేవిధంగా ట్రాన్స్పోర్ట్ చార్జీలు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా లేకపోవడం మ్యాచర్లో తేమశాతం అధికంగా ఉండటం వలన ప్రభుత్వం విధించిన నిబంధన ప్రకారం సీఎంఆర్ రైస్ రాక నష్టాలు వస్తున్నాయని రైస్ మిల్లు యాజమానులు ప్రభుత్వానికి పలు సందర్భాల్లో తెలియజేస్తున్నారు. ఈ సమస్యలను పరిగణలోకి తీసుకొని పరిష్కరించాల్సిన సివిల్ సప్లై రాష్ట్ర జిల్లా స్థాయి అధికారులు మరియు ప్రభుత్వం తమకు ఏమీ పట్టనట్లు వ్యవహరించడంతో సీఎంఆర్ ధాన్యం తీసుకోవటానికి మిల్లర్లు జంకుతున్నారు.

రైస్ మిల్లులో 12 శాతం మ్యాచరు ఉన్న 100 కేజీల ధాన్యానికి బియ్యము నూకలు కలిపి 65 కేజీలు వస్తుండగా కొత్తది 17 మ్యాచరు ఉన్న 100 కేజీల వరి ధాన్యానికి బియ్యం నూకలు కలిపి 60 కేజీల వరకే వస్తాయి. సిఎంఆర్ ధాన్యానికి సంబంధించి 100 కేజీల ధాన్యానికి పచ్చివి నూకలు బియ్యం కలిపి 67 కేజీలు బాయిల్డ్ 68 కేజీలు ప్రభుత్వానికి సీఎంఆర్ బియ్యం ఎఫ్ సి ఐ కి ఇవ్వాలి ట్రాన్స్పోర్ట్ ఖర్చులు ఉదాహరణకు రూ.50 నుండి రూ.60 అయితే ప్రభుత్వం మాత్రం రూ.20 నుండి రూ.30 మాత్రమే ఇస్తోంది.



ఇప్పటికీ గత నాలుగు సంవత్సరాలుగా కష్టం మిల్లింగ్ చార్జీలు ట్రాన్స్పోర్ట్ చార్జీలను ఇవ్వలేదు. ఉదాహరణకు ఒక రైస్ మిల్లుకు5 లక్షల రూపాయల ఖర్చు అయితే ప్రభుత్వం నుండి వచ్చే ఛార్జీలు మాత్రం రెండున్నర లక్షలు మాత్రమే మిల్లర్లు అదనంగా రెండున్నర లక్షలు నష్టపోయి ప్రభుత్వానికి బియ్యం పెట్టాల్సిన పరిస్థితి ప్రస్తుతం నెలకొన్నది ఉదాహరణకు క్వింటా క్వింటాలు డ్రై ధాన్యం బియ్యంగా మారిస్తే 40 రూపాయల ఖర్చు వస్తుండగా ప్రస్తుతం ప్రభుత్వం పది రూపాయలు ఇస్తుంది. మన పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో 100 రూపాయలు ఇస్తుండగా తెలంగాణలో మాత్రం ధాన్యం మిల్లింగ్ చార్జీలు 10 రూపాయలే ఇస్తున్నారు. దీనితో రైస్ మిల్లర్లు లక్షల కొద్ది రూపాయలు నష్టపోతున్నారు.

కర్ణాటక తమిళనాడు ఆంధ్ర ప్రదేశ్ మరియు ఇతర రాష్ట్రాలలో మాదిరిగా కష్టం మిల్లింగ్ చార్జీలను పెంచాలని, అదేవిధంగా ట్రాన్స్పోర్ట్ ఛార్జీలను కూడా పెంచాలని మిల్లర్లు కోరుతున్నారు అదేవిధంగా సిఎంఆర్ రైతుకు పంపించే దాన్యం 14 మ్యాచర్ ఉండే విధంగా చూడాలని మిలర్లు కోరుతున్నారు. గతంలో రైస్ మిల్లర్లు తరుగు తూకం కింద ఒక కేజీ నుండి 2 కేజీల ధాన్యం బస్తాకు అధికంగా తీసుకుంటుండగా ప్రస్తుతం మాత్రం 75 కేజీల బస్తాకు 75 కేజీలకు నిక్కచ్చిగా ధర నిర్ణయించి ఇవ్వాలని ప్రభుత్వం తెలియజేసింది టన్నుకు ఐదు కేజీల దాన్ని మాత్రమే తరుగు కింద ప్రస్తుతం ఇస్తున్నారు సీఎంఆర్ రైతు ధాన్యం సకాలంలో సివిల్ సప్లై అధికారులు తీసుకోకపోయినా బియ్యంలోను ధాన్యంలోనూ తేమశాతం తగ్గి తాము నష్టాలపాలు కావాల్సి వస్తుందని రైస్ మిల్లర్లు తెలియజేస్తున్నారు. అదేవిధంగా ధాన్యం లాటు వేసిన సందర్భంలో కింది బస్తాలలో ధాన్యం తేమతో నల్లగా మారిపోతుంది.

ఉమ్మడి నల్గొండ జిల్లాలో నల్లగొండ జిల్లాలో పచ్చి బియ్యం బిల్లులు 22, బాయిల్డ్ రైస్ మిల్లులు 63, అదేవిధంగా సూర్యాపేట జిల్లాలో పచ్చి బియ్యం ఇల్లులు 24, బాయిల్డ్ బియ్యం బిల్లుల 40, యాదాద్రి జిల్లాలో పచ్చి బియ్యం మిల్లులు 12, బాయిల్డ్ బియ్యం మిల్లులు 35 ఉన్నాయి. ప్రస్తుతం సీఎంఆర్ బాగాయబడ్డ మిల్లులకు ధాన్యం కేటాయించవద్దని ప్రభుత్వం ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చింది. అదేవిధంగా బకాయిలేని మిల్లర్లకు బ్యాంకు గ్యారంటీ లేకుండాగానే ధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది. కొనుగోలు కేంద్రాల నుండి నేరుగా ధాన్యాన్ని మిల్లులకే తరలించనున్నట్లు తెలిసింది ప్రస్తుతం రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశం ఏర్పాటుచేసి వారి న్యాయమైనసమస్యలను ప్రభుత్వం పరిష్కరించాల్సిన అవసరం ఉంది అప్పుడే సీఎంఆర్ దాన్యం తీసుకోవడానికి ప్రతి మిల్లర్ కూడా ముందుకు రావడం జరుగుతుంది.

పశుగణన పారదర్శకంగా నిర్వహించాలి



- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

పశుగణన పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 21వ జాతీయ పశుగణనను జిల్లా పశుసంవర్ధక అధికారి శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి, పోస్టర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పశుగణన ప్రతి ఐదు సంవత్సరాలకి ఒక్కసారి లెక్కిస్తారని జిల్లాలో 21 వ జాతీయ పశు గణన 25 అక్టోబర్ 2024 నుండి 02 ఫిబ్రవరి 2025 వరకు చేపట్టడం జరుగుతుందన్నారు.జిల్లా పశు సంవర్ధన అధికారి నోడల్ అధికారిగా, 37 మంది డాక్టర్లు సూపర్‌వైజర్లు గా, 139 ఎన్యూమరేటర్స్ గా పశు సంవర్ధక సహాయకులు, పారా సిబ్బంది, గోపాల మిత్రులు ఉంటారని తెలిపారు. 16 రకాల పెంపుడు జంతువుల సమాచారన్ని జాతుల వారీగా సేకరిస్తారన్నారు. ప్రభుత్వం భవిష్యత్‌లో చేపట్టే సంక్షేమ కార్యక్రమాలకు పశుగణన ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. పశువులు ఉదయం 11గంటల తర్వాత పశుగ్రాసం కొరకు బయటకు వెళ్తాయి కాబట్టి పశుగణన ఉదయం పూటనే ప్రారంభించాలని, గ్రామం లో ఒక చివరి నుండి మరో చివరకు ఒక్క ఇంటిని కూడా వదలకుండా లెక్కించుటకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, రోజు వారి గణన కి సంబందించి నివేదిక అందించాలని తెలిపారు.గ్రామ స్థాయి లో ఉండే పంచాయతీ కార్యదర్శి, మల్టి పర్పస్ వర్కర్ లను, స్వయం సహాయక బృందాల మహిళలలను అవసరం ఉన్న చోట సహాయం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఎడి డాక్టర్ వెంకన్న, డాక్టర్ పెంటయ్య, జిల్లాలోని డాక్టర్లు,పశు సంవర్ధక సహాయకులు, పారా సిబ్బంది, గోపాల మిత్రులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బీసీల సమిష్టి పోరాటంతోనే సమగ్ర కులగణన

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు

నవతెలంగాణ-తిరుమలగిరి



బీసీల సమిష్టి పోరాటంతోనే రాష్ట్రంలో సమగ్ర కులగణనకు ప్రభుత్వం జీవో జారీ చేసిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు అన్నారు. శుక్రవారం తిరుమలగిరి పట్టణంలోని పద్మశాలి భవనంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం అధ్యక్షతన నిర్వహించిన అఖిలపక్షాల రౌండ్ టేబుల్ సమావేశంలో రాంప్రభు పాల్గొని మాట్లాడారు. బీసీ సమాజం ఉద్యమాల వల్ల తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణన కోసం రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్18ని తీసుకొని రావడం, ఇది బీసీల పోరాట విజయమని అన్నారు. ఈ నెల 28 నుండి ప్రారంభమయ్యే కులగణనను ప్రతి ఒక్కరు సహకరించి కులాల పేరు తప్పనిసరిగా చెప్పి కులం యొక్క ఆత్మ గౌరవాన్ని అస్తిత్వాన్ని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కుల సంఘ నాయకులు కొత్తగట్టు మల్లయ్య, మహేశ్వరం జయ చందర్, మొడెపు సురేందర్, కొండ సోమయ్య, చింతకింది సోమనారాయణ, మద్దూరి కృష్ణమూర్తి,దుస్సా రామ్మూర్తి, సుంకరి కిరణ్, వంగరి సోమకృష్ణ, జంపాల శోభన్, వెంగలి మధు, దేవులపల్లి గణేష్, ముద్దంగుల యాదగిరి, అంబటి మహేష్ గౌడ్, వీరభత్తిని మురళి, వీరబత్తిని మల్లయ్య, కోట రాములు, మద్దూరి రాములు, మద్దూరి శేఖర్, రామగిరి ఉపేందర్, సోమేశ్, తరుణ్, ఎనగందుల రవి, పులిమటి వెంకన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా నాయకులు మల్లారెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నూతనకల్

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొంపెల్లి మల్లారెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ నాయకులు పగిళ్ల అశోక్ రెడ్డి, సైదిరెడ్డి, సతీష్ రెడ్డి బదుగుల శ్రీనివాస్ చరణ్ ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాల ఉత్తంకుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు చెందిన తోట అరుణకు రూ.37,000 మరియు పెండెం నరేష్‌కు రూ.22,000 చెక్కులను మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎరగాని నాగన్న గౌడ్ పార్టీ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బోధించార్జ్ చింతకాయల రాము కంటు వినోద్ తోట వీరబాబు మూలకలపల్లి రామకృష్ణ లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఉదార స్వభావాన్ని చాటుకున్న రేషన్ డీలర్

నవతెలంగాణ-సూర్యాపేట

అనారోగ్యంతో బాధపడుతున్న బాలిక కుటుంబానికి పట్టణానికి చెందిన ముంతాజ్ రూ.30 వేలు ఆర్థిక సహాయం అందజేసి తన దాతృత్వాన్ని ప్రదర్శించారు. ఆత్మకూర్(ఎస్) మండలం పాతర్లపహాడ్ గ్రామానికి చెందిన రేషన్ డీలర్ అరేంపుల రాములు చిన్న కూతురు మిర్యాల సంతోష భవాని ఆరోగ్యం బాగోలేకపోవడంతో సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న సూర్యాపేటలోని అంబేద్కర్ నగర్ రేషన్ డీలర్ ముంతాజ్ తనవంతుగా సాయం శుక్రవారం స్థానిక తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రహరి నాగరాజు, షేక్ ఖాజా,పి నాగయ్య, బి శైలజ, ఏపూరు రేషన్ డీలర్ వెంకన్న అభినందనలు తెలిపారు.

నాడు గేట్ మెన్‌గా.. నేడు ఉపాధ్యాయునిగా

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల పరిధిలోని చీదెళ్ళ గ్రామానికి చెందిన నిరుపేద, గీత కార్మిక కుటుంబానికి చెందిన గండు వెంకన్న యల్లమ్మల కుమారుడు గండు సతీష్ కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. కాగా సతీష్ గతంలో రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ రైల్వే ఉద్యోగానికి ఎంపికై సత్తెనపల్లి సెక్షన్లోని అనుపాలెం గ్రామంలో రైల్వే గేట్ మెన్‌గా విధులు నిర్వర్తిస్తూ, తను చిన్ననాటి కోరిక ఉపాధ్యాయ వృత్తిని చేపట్టాలన్న కలను నిజం చేసుకోవడం కొరకు డీఎస్సీ ఉద్యోగానికి ప్రిపేర్ అయ్యి ఇటీవల విడుదలైన డిఎస్సీ ఎస్జిటి ఫలితాల్లో జిల్లాలో 88 ర్యాంక్ సాధించి ఎస్జీటీగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సతీష్‌ను ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్, చీదేళ్ళ గ్రామానికి చెందిన సీనియర్ ఉపాధ్యాయుడు పరెడ్డి వీరారెడ్డి సన్మానించారు.

సెల్ ఫోన్లు బాధితులకు అప్పగింత

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణానికి చెందిన మార్గమధ్యంలో వేరు వేరు సందర్భాల్లో తమ యొక్క మొబైల్ ఫోన్లు పోగొట్టుకుని కోదాడ టౌన్ పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేసిన భాదితుల యొక్క మొబైల్ ఫోన్ లను CEIR Central Equipment Identity register అనే అప్లికేషన్ ద్వారా 16 మొబైల్ ఫోన్‌లను రికవరీ చేసి భాదితులకు ఈరోజు అప్పగించటం జరిగింది. ఇప్పటివరకూ ఈ అప్లికేషన్ ఉపయోగించి మొత్తం 110 మొబైల్ ఫోన్ లను రికవరీ చేసినట్లుగా కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపినారు. ఈ కార్యక్రమంలో కోదాడ టౌన్ సీఐ రాము, కోదాడ టౌన్ సిబ్బంది పాల్గొన్నారు.

గనుల భద్రతా వారోత్సవాల ముగింపు సమావేశం

నవతెలంగాణ-మేళ్లచెరువు



మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్‌లో 39వ గనుల భద్రతా వారవోత్సవాల ముగింపు సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ భద్రతా వారోత్సవాల సందర్భంగా గత రెండు రోజులుగా ప్రభుత్వ అధికారులు మరియు వివిధ సంస్థల నుంచి వచ్చిన గనుల అధికారులు సంస్థకు చెందిన మేళ్లచెరువు, చౌటపల్లి,వేపల మాదారం గనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పి.సనంత కుమార్, డిప్యూటీ డైరెక్టర్, మైన్స్ అండ్ సేఫ్టీ మాట్లాడారు. గనులను ప్రభుత్వము నిర్దేశించిన నియమ, నిబంధనలు అనుగుణంగా పని చెయ్యటం అభినందనీయం అని అన్నారు. ఈ సందర్భంగా సంస్థ ప్రెసిడెంట్ మరియు యూనిట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సంస్థ నడుపుతున్న గనుల యందు ప్రభుత్వ సూచనలు సలహాలు అలాగే చట్టపరమైన భద్రత విషయాల్లో కంపెనీ ఎప్పుడు రాజీ పడటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తనిఖీ అధికారులు సన్యాసినాయుడు, శివారెడ్డి, భాను ప్రసాద్, విద్యా కిరణ్, చందు, మదన్మోహన్ రెడ్డి తో పాటు మై హోమ్ మైన్స్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, అప్పలరాజు, సూర్యనారాయణ రాజు, నరేష్ పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ బెడ్రూం ఇండ్లను తక్షణమే ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్



గత ప్రభుత్వం నిర్మించి నిర్లక్ష్యంగా పంపిణీ చేయకుండా ఉన్న డబల్ బెడ్ రూమ్‌లను వెంటనే అర్హులైన పేదలకు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ మండల పరిధిలోని చిల్పకుంట్లలో గత ప్రభుత్వం నిర్మించిన 32 డబల్ బెడ్ రూమ్ లను వెంటనే రాజకీయాలకతీతంగా పేద ప్రజలను గుర్తించి అర్హులైన వారికి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇండ్ల పంపిణీలో జాప్యం చేస్తే సీపీఐ(ఎం) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పేదలను గుర్తించి తామే పంపిణీ చేసి ఇండ్లలో నివాసం ఉంచుతామని, ప్రజా ప్రతినిధులను, అధికారులను హెచ్చరించారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారికి స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్తయ్య మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు లింగయ్య, బత్తుల తిరుమలేష్, కూసు సైదులు, బొజ్జ విజయ్‌కుమార్, సందీప్, కామ పరమేష్, బుల్లెద్దు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'ఘన వ్యర్థాల నిర్వహణలో సూర్యాపేట భేష్'



నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలో ఘన వ్యర్థాల నిర్వహణలో (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్) భాగంగా అవలంబిస్తున్న నూతన పారిశుద్ధ్య విధానాన్ని ఖమ్మం జిల్లా మధిర, వైరా, కోదాడ, హుజూర్ నగర్, నేరేడు చర్ల, తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్లు, సందర్శించి భేషుగ్గా ఉందని అభినందించారు. రాష్ట్ర పురపాలక పరిపాలన శాఖా సంచాలకుల ఆదేశాల మేరకు శుక్రవారం వారు పట్టణంలోని పుల్లారెడ్డి చెరువు ప్రక్కన గల సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్‌ను సందర్శించి మురికి నీటిని ట్రీట్ మెంట్ చేసే విధానాన్ని అధ్యయనం చేశారు. అక్కడ వున్న ఇంజనీర్లను ట్రీట్ మెంట్ చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. బాలెంల డంపింగ్ యార్డ్‌ను సందర్శించి డంపింగ్ యార్డ్‌లో నిర్వహిస్తున్న సెమి ఆటో మీటర్ సాలిడ్ వెస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్‌ను సందర్శించి మిక్సడ్ వెస్ట్ చెత్తను సెగ్రి గ్రేషన్ చేయు విధానాన్ని వేరు చేసిన తర్వాత చెత్తను స్టోరేజ్ చేయు విధానాన్ని పరిశీలించారు. అనంతరం జమున నగర్ డంపింగ్ యార్డ్‌లో తడి పొడి చెత్తను వేరుచేసి సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని, వాన పాములు ఉత్పత్తి అయ్యే విధానాన్నిని అధ్యయనం చేశారు. ప్లాస్టిక్ వేస్ట్ క్యారీ బ్యాగులను శుద్ధి చేసి గ్రైండింగ్ చెసి ప్లాస్టిక్ షడ్డర్ మిషన్ ద్వారా ప్లాస్టిక్‌ను ముడి పదార్థంగా చేసి తయారు చేస్తున్న టైల్స్, ఇటుకలు తయారి విధానాన్ని పరిశీలించారు. ప్లాస్టిక్ ముడిపదార్ధాన్ని పైపుల తయారీకి అమ్మడం జరుగుతున్నదని వాటి ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం సమకూరుతుందని మున్సిపల్ ఛైర్మెన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, కమిషనర్ బి. శ్రీనివాసులు ఈ సందర్భంగా వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా కమీషనర్ చింతావేణు,మధిర కమీషనర్ సంపత్,కోదాడ కమీషనర్ రమాదేవి, హుజూర్ నగర్ కమీషనర్ యాకుబ్ పాషా,తిరుమల గిరి కమీషనర్ బుచ్చిబాబు,నేరేడు చర్ల కమీషనర్ అశోక్ రెడ్డి, మున్సిపల్ డీ. ఇ.సత్యారావు,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,హెల్త్ అస్సిటెంట్ సురేష్, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ బూర సతీష్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, జూనియర్ అస్సిటెంట్ లు ఎండి.గౌసుద్దీన్,ఎస్.ఎస్ .ఆర్ .ప్రసాద్,ఇండ్ల మనోజ్ ,యాదగిరి పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే సామేలు

నవతెలంగాణ-మద్దిరాల



రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలో కుంటపల్లి గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. సన్నాలకు 500 రూపాయల బోనసును రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని అమ్ముకోవాలి.దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని, ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు లేకుండా సిబ్బంది చూడాలని అన్నారు.రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరను కల్పిస్తుంది.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతని రైతుల కొరకు తీసుకొచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, నాయకులు పచ్చిపాల సుమతి వెంకన్న, మార్త కృష్ణ మూర్తి,కోడి శ్రీశైలం, పొన్నం వెంకన్న,మద్దెల బిక్షపతి గౌడ్,చామకూరి శ్రీనివాస్, అశోక్ రెడ్డి, సాయి రెడ్డి,కోతి శ్రీధర్ రెడ్డి,మద్దెల నరేష్,వెంకట్, రమేష్,అంజయ్య, కోటి,మధు, తహసిల్దార్ అమిన్ సింగ్,ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి,ఏపీఎం మైసయ్య,మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల సేవలు మరువలేనివి



- సీఐ రామకృష్ణారెడ్డి

నవతెలంగాణ-మునగాల

విధి నిర్వహణలో అమరులైన పోలీసుల సేవలు మరువలేనివని మునగాల సీఐ రామకృష్ణా రెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మునగాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు త్యాగాలు వెల కట్టలేనివన్నారు. పోలీసులు విధుల పట్ల బాధ్యతగా పనిచేస్తూ నిత్యం సమాజానికి సేవలందిస్తు న్నారని గుర్తు చేశారు. ఈ సంవ త్సరం కాలం లో దేశంలోఅమరు లైన 214 మంది పోలీసు సిబ్బం ది,మరియు జవాన్ల సేవలను స్మ రించుకుంటూ అమరవీరుల కు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అంతకు ముందు అమరవీరుల స్మారక శాంతి ప్రదర్శనను సిఐ జాతీయ జెండాను ఊపి ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో ని ప్రభుత్వ వైద్యశాల నుండి గణపవరం ప్లైఓవర్ అండర్ పాస్ బ్రిడ్జి వరకు ర్యాలీ నిర్వహించారు. పోలీసులు అమరవీరుల స్మారక వారోత్సవా ల స్మారకార్థం కొవ్వొత్తుల శాంతి ర్యాలీ సంస్మరణ సభ నిర్వహించ డం అభినందనీయమని పోలీసులు కొనియాడారు. జర్నలిస్ట్ సిహెచ్ సీతారాం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ బి.ప్రవీన్ కుమార్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు అలుగు బెల్లి వెంక టరెడ్డి, సంగెపు నర్సింహారావు, అనంతుల కృష్ణ, పసుపులేటి వెంకన్న, తాటికొండ శ్రీనివాస్,కాంచాని కృష్ణమూర్తి, వల్లోజు శివ, కాసర్ల రామాంజి, కందిబండ హరీష్ పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండా బాణసంచా విక్రయిస్తే కఠినచర్యలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలో ఏడు మండలాల్లో అనుమతులు లేకుండా బాణసంచా మందులు విక్రయం చేసినట్లయితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేసి దుకాణాలను సీజ్ చేస్తామని అగ్నిమాపక శాఖ అధికారి పాస్య సుబ్బరామిరెడ్డి తెలియజేశారు. అగ్నిమాపక శాఖతో రెవెన్యూ పోలీస్ శాఖల అనుమతులు కూడా తప్పనిసరి అన్నారు. బాణసంచా మందులు అమ్మే ప్రదేశంలో ఫైర్ సేఫ్టీకి సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిబంధనలను బాణసంచా విక్రయ దారులు తప్పక పాటించాలన్నారు. ఇండ్ల మధ్యన బాణాసంచా మందుల అమ్మకాలు చేపట్టరాదన్నారు.

తూకాల్లో చేతివాటం.. తూనికల్లో అక్రమాలు

- వినియోగదారులను నిలువు దోపిడీ చేస్తున్న వ్యాపారులు
- అడుగడుగునా దగా.. కొరవడిన నిఘా

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల్లో వినియోగదారులు చేస్తున్న కొనుగోళ్లపై చెల్లించే డబ్బులకు సరైన న్యాయం జరగడం లేదు. కిరాణషాపులు మొదలుకొని సూపర్ బజార్‌ల వరకు తూనికలు, కొలతలలో మోసం చేస్తూ వ్యాపారులు వినియోగదారులను నిలువుదోపిడీ చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 5 వేలకుపైగా వివిధ రకాల షాపులు ఉన్నాయి. కాగా ప్రతిరోజూ తూనికలు, కొలతలు శాఖ వారు తనిఖీలు చేపట్టాల్సి ఉంటుంది. కానీ జిల్లాలో ఇది మచ్చుకైనా కనిపించదు. ఒకవైపు విపరీతంగా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలు, మరోవైపు అవినీతి వ్యాపారుల దోపిడీతో వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదులు అందుతున్నప్పటికి పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు ముందు గానే ఎలక్ట్రానిక్ తుకాలలో సరుకు తక్కువ వచ్చేలా ఏర్పాటు చేసుకుంటూ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. వినియోగదారులు స్వయంగా తూకం వేసుకునే వీలు లేకపోవడంతో మోసాలు బయటపడటం లేదు. ప్యాకెట్ కమోడిటీస్ చట్టంలోని 6(1-ఎ) నిబంధన ప్రకారం తినుబండ్లరాల ప్యాకెట్లపై తయారీ తేదీ గడువుముగిసే తేదీ కచ్చితంగా ముద్రించాలి. కానీ ఇది ఎంత మేరకు అమలవుతుందని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. తూకాల్లో అక్రమాలకు పాల్పడడమే కాకుండా మరోవైపు సరుకుల కల్తీకి పాల్పడుతూ వ్యాపారులు రెండు చేతుల సంపాదిస్తున్నారు.

ముద్రణలేని తూకం రాళ్లు..

సాధారణ తూకం రాళ్ళను ప్రతి రెండేళ్లకోసారి తూనికలు కొలతల శాఖ నుండి ముద్ర వేసుకోవాలి. ఇందుకు నిర్ణయించిన ఫీజు చెల్లించాలి. ఎలక్ట్రానిక్ కాంటాలకు సంవత్సరానికి ఒకసారి తనిఖీ చేయించుకొని స్టాంపు వేయించుకోవాల్సి ఉంటుంది. మార్కెట్లో తూకం రాళ్లను గమనిస్తే ఇలాంటి ముద్రలు కనిపించవు. కొంతమంది వ్యాపారులు ఏళ్ల తరబడి ఒకే తూకం రాళ్ళను వినియోగిస్తున్నారు. కిలో తూకం రాయిని చూస్తే దానిపై ముద్రించిన అక్షరాలు సైతం అరిగిపోయి ఉంటున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో ముద్రించిన బాట్లు కాకుండా వట్టి



రాళ్లను తరాజులో వేసి సరుకులను తూకం వేస్తూ అవకతవకలకు పాల్పడుతున్నారు. ప్రధానంగా పండ్ల దుకాణాలు, చికెన్, మటన్ దుకాణాలు, చేపల మార్కెట్లు, కిరాణా షాపులలో, పెట్రోల్ బంకులలో పరిస్థితి దారుణంగా ఉందని వినియోగదారులు పేర్కొంటున్నారు.

పర్యవేక్షణ కరువు..

తూనికలు కొలతల్లో జరుగుతున్న మోసాలను పగడ్బందీగా అరికట్టాలంటే ఎప్పటికప్పుడు తనిఖీలు జరపాల్సి ఉంటుంది. ఇందుకు చాలినంత సిబ్బంది అందుబాటులో ఉండాలి. కానీ ఏండ్ల తరబడి జిల్లాలో సిబ్బంది కొరత అలానే ఉన్నది. దీంతో ప్రతిరోజు ఏదో ఒకచోట తనిఖీలు చేయాల్సినప్పటికీ చేయడం లేదు. కొనుగోలు దారుల నుండి ఫిర్యాదులు అందినప్పుడు తనిఖీలు నిర్వహించాలి.

ల్యాబ్ ఉన్నా.. సిబ్బంది, పరికరాల కొరత

వ్యాపారుల మోసాలను శాస్త్రీయంగా పరిశీలిస్తే తప్ప కొన్నిసార్లు గుర్తించలేము. అలాంటి తప్పులను పసిగట్టాలంటే కచ్చితంగా పరికరాలు, ల్యాబ్, వసతి ఇతర యంత్రాలు ఉండాలి. ప్రస్తుతం జిల్లాకు ఒకటి చొప్పున జిల్లా స్థాయిలో వర్కింగ్ స్టాండర్డ్ ల్యాబ్ ఉన్నా.. అందులో సరిపడా సిబ్బంది, పరికరాలు లేవు. తనిఖీ సమయంలో స్వాధీనం చేసుకున్న వాటిని ల్యాబ్‌లో పరీక్షిస్తారు. అక్కడి నుండి సెకండరీ స్టాండర్డ్ ల్యాబ్‌కు పంపిస్తారు. నివేదిక అందిన తర్వాత బాధ్యులపై చర్యలు తీసుకుంటారు. అధికారులు రెండు విభాగాలుగా దాడులు చేస్తారు. ఒకటి పారిశ్రామిక జోన్, రెండు కమర్షియల్ జోన్ ఉంటుంది. పారిశ్రామిక జోన్ లోకి పరిశ్రమలు, పెట్రోల్ బంకులు, వేబ్రిడ్జిలు ఉత్పత్తి సంస్థలు వస్తాయి. అదేవిధంగా కమర్షియల్ జోన్‌లోకి కిరాణా దుకాణాలు, సూపర్ బజార్లు, చిన్న చిన్న సంస్థలు వస్తాయి. అయితే ముఖ్యంగా ప్రజలకు ఎక్కువగా కమర్షియల్ జోన్‌తోనే సంబంధం ఉంటుంది. అయితే ప్రస్తుతం జిల్లాలో పనిచేస్తున్న అధికారులు పారిశ్రామిక జోన్ వ్యవహారాలపై దృష్టి పెడుతున్నారనె విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తుకాల్లో మోసాలు, కల్తీలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
శనివారం | అక్టోబర్ 26, 2024 | www.navatelangana.com

విద్యాభివృద్ధికి దివీస్ కృషి అభినందనీయం

నవతెలంగాణ-చౌటుప్పల్



విద్యాభివృద్ధికి దివీస్ కృషి అభినందనీయమని చౌటుప్పల్ మండల విద్యాధికారి సరవయ్య తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో దివీస్ లాబొరేటరీస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రూ.39,08,894 విలువైన సైన్స్ ల్యాబ్ పరికరాలను ఆయన మండలంలోని 22 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, గురుకులం బాలికల పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, మోడల్ స్కూల్‌కు పంపిణీచేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దివీస్ వారు అందించిన ఈ పరికరాల ద్వారా విద్యార్థులకు సబ్జెక్టుల్లో ప్రాక్టికల్ పరిజ్ఞానాన్ని పొందడానికి ఎంతగానో ఉపయోగపడ్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, దివీస్ ప్రతినిధులు ఎస్.సాయికృష్ణ, బి.గోపి పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా కొండా శ్రీకాంత్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా కొండ శ్రీకాంత్ (ఆంధ్రప్రభ),ఉపాధ్యక్షునిగా ఎస్ కె పాషా (నమస్తే తెలంగాణ),ప్రధాన కార్యదర్శిగా కలకొండ సంజీవ(ప్రజాపక్షం), కోశాధికారిగా ఉప్పల వెంకటేష్,(వార్త మిర్రర్)సహాయ కార్యదర్శిగా గంగాపురం సాయి,గౌరవ సలహాదారుగా పాలకుర్ల యాదయ్య,గౌరవ అధ్యక్షుడిగా తడకమల్ల శ్రీధర్,కార్యవర్గ సభ్యులుగా పందుల నర్సింహ,చిలువేరు అంజయ్య,సిలువేరు వీరేశం,కొండ శ్రీనివాస్, పందులవెంకటేష్, గజవెల్లి వెంకటేశ్వర్లు, చిలువేరుసంజీవ, చిలువేరు రమేష్, బాకారం నాగార్జున, సికి మెట్ల ప్రభాకర్, సిర్పింగి బాలరాజు, నేనావత్ జలంధర్‌నాయక్ ఎన్నికయ్యారు.

మార్కెట్ కమిటీ చైర్మెన్, డైరెక్టర్లకు సన్మానం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మెన్, డైరెక్టర్లుగా నూతనంగా ఎన్నికైన వారిని శుక్రవారం భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.మార్కెట్ కమిటీ చైర్మెన్ కనుకుంట్ల రేఖ బాబురావు, డైరెక్టర్లు చిన్నం శ్రీనివాస్, పిట్టల రజితలను భువనగిరి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రానున్న రోజులలో కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేయాలని, పార్టీ అభివృద్ధి కోసం పని చేసిన వారికి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి నుచ్చు నాగయ్యయాదవ్, మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్, పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎల్లంల జంగయ్య యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బింగి భిక్షపతి, చుక్క స్వామి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, బొల్లేపల్లి అశోక్, మంగ ప్రవీణ్, ఏడు మేకల మహేష్‌యాదవ్, ఉడుత ధనకోటి, గంగదేవి రవి, పిట్టల వెంకటేశం, ఆంజనేయులు, కొండమడుగు అశోక్, కనకుంట్ల సురేష్ , కనుకుంట్ల కొండలు, లకావత్ సురేష్ లు పాల్గొన్నారు.



ప్రజా చైతన్యయాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

సీఎం రేవంత్‌రెడ్డి చేపడుతున్న మూసీ పునరుజ్జీవానికి మద్దతు తెలుపుతూ చేస్తున్న ప్రజాచైతన్య యాత్రను విజయవంతం చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా చైతన్య యాత్ర శనివారం ఉదయం 10 గంటలకు పోచంపల్లి మండలం పిలాయిపల్లి చౌరస్తా నుండి పాదయాత్రగా బయల్దేరి పిలాయిపల్లి -మక్త అనంతారం గ్రామాల మధ్య మూసీ బ్రిడ్జిపై మూసీ పరివాహక ప్రాంత ప్రజలు, రైతులు, కుల వృత్తుల వారితో మూసీని సందర్శిస్తారన్నారు.మూసీ కాలుష్యం వల్లఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని మూసి పునర్జీవనం వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరిస్తారు. మూసి పునర్జీవనం వల్ల ఉమ్మడి నల్గొండ జిల్లా ముఖ్యంగా భువనగిరి ప్రాంతంలో కాలుష్య నివారణ జరిగి పర్యావరణ పరిస్థితులు మెరుగుపడతాయని వివరించనున్నారు. స్వచ్ఛమైన నీరు ప్రవహించడంతో సాగు తాగునీరు ఇబ్బందులు తగ్గుతాయని వివరించనున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని శేరిగూడెం గ్రామానికి చెందిన తుమ్మల తిరుమల్‌రెడ్డికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నరసింహారెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రూ.88500 సీపీఐ(ఎం) నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంటోజు.శ్రీనివాస్‌చారి, దోనూరు బుచ్చిరెడ్డి,గుంటోజు సుదర్శనాచారి, తుమ్మల శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ కర్తల శంకరయ్య,కర్తలసత్తయ్య, తుమ్మలనర్సిరెడ్డి,వెలిమినేటి బసవరెడ్డి,ఎలిమినేటినర్సిరెడ్డి,సత్తిరెడ్డి,తుమ్మల జంగారెడ్డి,సింగం నర్సింహ, వీరబ్రహ్మం, చెల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కనకదుర్గ దేవాలయంలో అన్నదానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలో శుక్రవారం శ్రీ కనకదుర్గ ఆలయంలో ఆలేటి సంధ్యారాణి, అనిల్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాల వితరణ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ కోశాధికారి బేతి రాములు అమ్మవారి ప్రతిమను,చీరను సంధ్యారాణి, అనిల్ దంపతులకు ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో ముదిగొండ శ్రీకాంత్, పోరల్ల సతీష్ కుమార్ వి, సత్యనారాయణ,నాగేందర్ ,చంద్రశేఖర్, శ్రీనివాస్, కే మోహన్‌తో పాటు భక్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలకు ట్రావెల్స్ దాతలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట శుక్రవారం, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర నాల్గో మహాసభలు చిక్కడపల్లి హైదరాబాదులో జరిగే మహాసభలకు యాదగిరిగుట్ట మండలం నుండి వెళ్లేందుకు దాతలు యాదగిరి గుట్ట కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, పీఏసీఎస్ డైరెక్టర్ యేమాల ఎలేందర్ రెడ్డి, మండల నాయకులు దుంబాల వెంకటరెడ్డి, కళ్లెం జాంగిర్ గౌడ్ ట్రావెల్స్ సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు యాకూబ్ పాల్గొన్నారు.


సిమెంట్ ఫ్యాక్టరీ రద్దయ్యేంతవరకు బీఆర్ఎస్ పోరాటం

నవతెలంగాణ-రామన్నపేట

ప్రజల ప్రాణాలు తీసే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ రద్దయ్యేంతవరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్ తెలిపారు. మండలకేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 23న అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ముక్తకంఠంతో తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారన్నారు.మండల ప్రజల చైతన్యం అద్భుతమన్నారు.

ఎర్రజెండా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న సత్తయ్య

నవతెలంగాణ-మోత్కూర్



ఎర్రజెండా ఉద్యమాలలో వామపక్షవాది నెర్లకంటి సత్తయ్య చురుకుగా పాల్గొనే వారని, ఎన్నో ఒడుదోడుకులు వచ్చిన ధైర్యంగా నిలిచారని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి గుండు వెంకటనర్సుఅన్నారు.శుక్రవారం మోత్కూర్ మండలం ముషీపట్ల గ్రామానికి చెందిన సీనియర్ వామపక్ష వాది సత్తయ్య మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని వెంకట నర్సు సందర్శించి పూల మాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రైతు సంఘం నాయకులు పైళ్ల యాదిరెడ్డి, పైళ్ల రాంరెడ్డి, దడిపల్లి ప్రభాకర్, పాటి శ్రీనివాసరెడ్డి, పానుగుల రమేష్, మాంద్ర చంద్రయ్య, ఎన్నం వెంకట్‌రెడ్డి, మెండు శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలంలోని తుముకుంట గ్రామానికి చెందిన ఏలూరి బాలమల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని శుక్రవారం కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మన్నెం నరేందర్‌రెడ్డి పరామర్శించారు.తనవంతు సహాయంగా 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మేకల శ్రీశైలం, పులి శ్రీరాములు, మేకల వెంకటేష్, మోటే నర్సింహులు, సలీం, శ్రీకాంత్, బాలకృష్ణ, పోచయ్య, హరికృష్ణ పాల్గొన్నారు.



బస్వాపురం ప్రాజెక్టుకు రూ.500 కోట్లు కేటాయించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



బస్వాపురం రిజర్వాయర్‌కు 500 కోట్ల రూపాయలు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని, ముంపునకు గురైన నిర్వాసితులకు వెంటనే పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించి, పునరావాసం కల్పించి, ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండలపరిధిలోని వడపర్తి గ్రామంలో ఆపార్టీ భువనగిరి మండల 8వ మహాసభ పల్లెర్ల భిక్షపతి నగర్, కామ్రేడ్ కొల్లూరి పోచయ్య, బండారి యాదగిరి ప్రాంగణంలో పల్లెర్ల అంజయ్య, దయ్యాల లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికంగా సీనియర్ నాయకులు పాండాల మైసయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, అమరజీవి సీతారాం ఏచూరి, అమరవీరులకు సంతాపాన్ని ప్రకటిస్తూ నివాళులర్పించారు.ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడారు.బస్వాపురం రిజర్వాయర్ నిర్మాణ కాంట్రాక్టర్కు డబ్బులు చెల్లించకపోవడంతో రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కావడం లేదన్నారు.రిజర్వాయర్‌కు సంబంధించిన నిధులను ఎప్పుడు విడుదల చేస్తారో ప్రభుత్వం వెంటనే తెలియజేయాలని కోరారు.యాదాద్రి భువనగిరి జిల్లాకు సాగునీటి ప్రాజెక్టుగా ఉన్న బస్వాపురం రిజర్వాయర్ ను వెంటనే పూర్తి చేసి జిల్లా వ్యాప్తంగా రైతాంగానికి సాగు నీరందించాలని డిమాండ్ చేశారు.రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న బీఎన్.తిమ్మాపురం, లప్పానాయక్ తండా, చౌక్లా తండా ముంపు బాధితులను , బస్వాపురం గ్రామంలో భూములు కోల్పోయిన వారికి పూర్తిగా నష్టపరిహారం చెల్లించాలని కోరారు.ఇండ్లు కోల్పోయిన వారికి వెంటనే ఇండ్ల నిర్మాణం చేపట్టి వెంటనే పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు.బస్వాపురం ప్రాజెక్టును పూర్తి చేసి వడపర్తి కత్వను వెడల్పు చేయాలన్నారు.వడపర్తి కత్వా ద్వారా భువనగిరి పెద్ద చెరువు, బీబీనగర్ చెరువులను నింపి భువనగిరి, బీబీనగర్ మండలాలతో పాటు జిల్లాలోని 9 మండలాలకు సాగునీరు అందించాలని కోరారు.బస్వాపురం ప్రాజెక్టు పూర్తిచేసి భూనాది గాని కాలువదారు గోదావరి జల్లాలు అందిస్తే మూసీ కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. మండలవ్యాప్తంగా భూములు సేద్యం చెసుకుంటున్న పేదలకు, దళితులకు ప్రభుత్వం వెంటనే పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని, ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, మండలంలో భూ పంపిణీ నిషేధం ఎతివేసి భూమి లేని పేదలకు మూడెకరాల భూమి ఇవ్వాలని కోరారు.మండలంలోని అన్ని గ్రామాలకు సీసీ రోడ్లు చేపట్టాలని, మండలంలోని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ,పీఎస్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియరాజు, మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, కొండఅశోక్, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు సిల్వేరు ఎల్లయ్య అబ్దుల్లాపురం వెంకటేష్, పాండాల మైసయ్య, ఎల్లయ్య కొండాపురం యాదగిరి, చోక్కకుమారి, దయ్యాల మల్లేష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

రైతులు ఆరుగాలం పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మార్కెట్ ధరకు అమ్ముకోవాలని సింగిల్ విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని మందోల్లగూడెం నేలపట్ల ఎస్.లింగోటం గ్రామాలలో సింగిల్ విండో ఆధ్వర్యంలో నెలకొల్పిన వరికొనుగోలు సెంటర్లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయఅధికారి ముత్యాలనాగరాజు, సింగిల్‌విండో వైస్‌చైర్మెన్ అంజయ్యగౌడ్, మాజీఎంపీటీసీ బూరు కృష్ణారెడ్డి, వెంకటేశం, బత్తులశంకర్, ఢిల్లీ మాధవరెడ్డి, డైరెక్టర్లు సింగిల్‌విండో కార్యదర్శి వై.రమేష్,వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్ :యాదగిరిగుట్ట మండలం మాసాయిపేటలో పీఏసీఎస్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మెన్ ఇమ్మడి రాంరెడ్డి, యాదగిరిగుట్ట కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పీఏసీఎస్ డైరెక్టర్ యేమాల ఎలేందర్‌రెడ్డి, కానుగు బాలరాజుగౌడ్, మండల నాయకులు కళ్లెం జహంగీర్‌గౌడ్ పాల్గొన్నారు.

అదేవిధంగా మండలంలోని మైలార్‌గూడెం పీఏసీఎస్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, పిఎసిఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, మాజీ సర్పంచ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా మదర్ డైరీ డైరెక్టర్ పుప్పాల నరసింహులు, కానుగు బాలరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బండి అశోక్, గ్రామ శాఖ అధ్యక్షులు కాదూరి భాను చందర్ తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్టలో..



యాదగిరిగుట్టలో..

నవంబర్ 10, 11వ తేదీలలో.. వలిగొండలో డీవైఎఫ్ఐ జిల్లా మహాసభలు

- ఆ సంఘం జిల్లాకార్యదర్శి గడ్డం వెంకటేశ్

నవతెలంగాణ-వలిగొండ



డీవైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా ద్వితీయ మహాసభలు నవంబర్ 10, 11వ తేదీలలో వలిగొండ పట్టణ కేంద్రంలోని శివశక్తి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ఆసంఘం జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, మండల అధ్యక్ష,కార్యదర్శులు కవిడే సురేష్, ధ్యానబోయిన యాదగిరి తెలిపారు. శుక్రవారం మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని వాడు విడుదల చేసి మాట్లాడారు.విద్యార్థి యువజన పోరాటాలకు నిలయమైన వలిగొండ మండలకేంద్రంలో డీవైఎఫ్ఐ జిల్లా ద్వితీయ మహాసభలు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం యువతకు అనేక హామీలు ఇచ్చి ఇచ్చిన మాట మీద నిలబడలేక నిరుద్యోగ యువతను మోసం చేయడం మొదటి పనిగా పెట్టుకుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జరుగుమల్ల శ్రీకాంత్, మలుగ పాండు, షరీఫ్, యాదయ్య పాల్గొన్నారు.

టీజీఈజేఏసీ జిల్లా కమిటీ సమావేశం



నవతెలంగాణ-భువనగిరి

ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ కమిటీ. యాదాద్రి భువనగిరి జిల్లా సమావేశం స్థానిక వివేరా హోటల్ లో శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశంలో 45 సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సమావేశములో టీజేఈజేఏసీ నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జిల్లా నూతన కమిటీ ఇదే..


చైర్మెన్‌గా మందడి ఉపేందర్‌రెడ్డి, సెక్రెటరీ జనరల్‌గా ధరణికోట భగత్, అడిషనల్ సెక్రెటరీ జనరల్‌గా కుంట్ల మరేందర్ రెడ్డి, కో- చైర్మెన్లుగా ముక్కెర్ల యాదయ్య,చీకూరి జగన్, బాణాల రాంరెడ్డి, రెవెన్యూ శ్రీకాంత్‌రెడ్డి, పంచాయతీరాజ్, డిప్యూటీ సెక్రెటరీ జనరల్స్, ఎం డి ఖదీర్, జి శశికాంత్, పంచాయతీ సెక్రెటరీగా శ్రీకాంత్, అజీజ్ అలీఖాన్, అగ్రికల్చర్ ఆఫీసర్స్ , వైస్ చైర్మెన్లుగా కల్లూరి రమేష్, నాయిని లక్ష్మీనరసింహారెడ్డి, కేతావత్ రవీందర్‌నాయక్, కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, పెన్షనర్స్ పి రవికుమార్, రెవెన్యూ, వై.శ్రీనివాస్‌రెడ్డి, పి.శ్రీనివాస్, వెటర్నరీ, సెక్రెటరీలుగా జి అంబికా ఇరిగేషన్, ఎండి జానీ, సెర్ప్, కటరమణ, వెటర్నరీ సురేష్, సిలివేరు మహేష్, మోడల్ స్కూల్,కే రమేష్‌బాబు టాప్రా, ఫైనాన్స్ సెక్రెటరీ, కే కుమార్, మున్సిపల్, ఆఫీస్ సెక్రెటరీలుగా సిహెచ్ లక్ష్మి,కేజీబీవీ, గడ్డం బాలస్వామి, అనిల్, ప్రచార సెక్రెటరీ, శైలజ, మహిళా ప్రతినిధి, డి.కవిత ఇరిగేషన్లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన టీజేఈజేఏసీ చైర్మెన్ మందడి ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ 2022 నుండి రావాల్సిన ఐదు కరువు(డి.ఎ)భత్యాలను వెంటనే విడుదల చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని ఆర్థిక బిల్లులను క్లియర్ చేయాలని, పెరిగిన ధరలకనుగుణంగా 51 శాతం ఫిట్‌మెంట్‌తో తెలంగాణ రాష్ట్ర రెండవ పీఆర్సీని అమలు చేయాలని కోరారు.ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్లకు ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని, పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,317 జీవోను సమీక్షించి, బాధితులకు సత్వర న్యాయం చేయాలని కోరారు.



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూ పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక నెంబర్ 3 పాఠశాలలో నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 70 మంది విద్యార్థులకు జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జండగే చేతుల మీదుగా షూ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వము యూనిఫామ్, టెక్స్‌బుక్స్ అందించడం జరుగుతుందని తెలిపారు. యాదాద్రి జిల్లాలో 270 మంది ఉపాధ్యాయులకు కొత్తగా జాయినింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి.నాగిరెడ్డి, యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి ధనంజనేయులు, కౌన్సిలర్ ఊదరి లక్ష్మి, మండల విద్యాధికారి నాగవర్ధన్‌రెడ్డి ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఏఏపీసీ చైర్మెన్ గంగా లక్ష్మి, నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సరగడ కరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సదర్ సమ్మేళనానికి విరాళం అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం

శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగే సదర్ సమ్మేళనకు శ్రీకృష్ణ యాదవ సంఘం మండల అధ్యక్షులు, ఈశ్వర్ ఫౌండేషన్ చైర్మెన్ కూకుట్ల ఈశ్వర్ యాదవ్ రూ.21 వేల విరాళాన్ని శుక్రవారం శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేశంకు అందజేశారు.ఈ కార్యక్రమంలో యాదవసంఘం నాయకులు, యాదవులు తదితరులు పాల్గొన్నారు.

27న సీపీఐ(ఎం) మండల మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గుండాల

ఈనెల 27న పెద్దపడిశాలలో జరిగే సీపీఐ(ఎం) మండల 6 వ మహాసభలకు పార్టీ సభ్యులందరూ సకాలంలో హాజరై జయప్రదం చేయాలని మండల కమిటీ సభ్యుడు పోతరబోయిన సత్యనారాయణ కోరారు.శుక్రవారం నిర్వహించిన పెద్దపడిశాల గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు.మహాసభలకు ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహాంగీర్,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి మద్దెపురంరాజు హాజరవుతారని తెలిపారు.ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు పార్టీ జెండావిష్కరణతో ప్రారంభించే ఈ మహాసభలలో గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకుంటామన్నారు.ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి మల్లెబోయిన బాలయ్య,మాజీ ఉపసర్పంచ్ పోతరబోయిన అంజయ్య,మండల కమిటీ సభ్యులు యండి.ఖలీల్,శాఖపురం లింగయ్య,యాకన్న,సుదర్శన్ పాల్గొన్నారు.

నేడు మందోల్లగూడెంకు మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి రాక

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం మందోల్లగూడెం గ్రామానికి బోరెం జనార్ధన్‌రెడ్డి 28వ వర్ధంతి మహాసభకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ శనివారం హాజరుకానున్నట్లు సీపీఐ(ఎం) మండల నాయకులు కొండే శ్రీశైలం శుక్రవారం తెలిపారు.బోరెంజనార్ధన్‌రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు సేవలను కొనియాడుతూ మందోళ్లగూడెం కందగట్ల ఎల్లయ్యతోటలో సంస్మరణ సభ అనంతరం11వ గ్రామశాఖ మహాసభ జరుగుతుందన్నారు. మహాసభకు వచ్చే క్రియాశీల నాయకులు, కార్యకర్తలు రెడ్‌షర్ట్ ధరించి రావాలని కోరారు.

ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శిగా అనురాధ ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



బి.అనురాధ





ఈనెల 21-23 వరకు భద్రాద్రి కొత్తగూడెంలో జరిగిన ఐద్వా రాష్ట్ర నాలుగో మహాసభల్లో యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ నుండి రాష్ట్ర కమిటీకి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బట్టుపల్లి అనురాధ, రాష్ట్ర కమిటీ సభ్యులుగా అవ్వారి రామేశ్వరి, కల్లూరి నాగమణి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అనురాధ శుక్రవారం మాట్లాడుతూ జిల్లాలో మహిళా సమస్యలు పరిష్కారమయేంతవరకు రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. మహిళల హక్కుల సాధనకు గళం ఇప్పుతామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

మున్సిపల్ కార్మికులకు కనీసవేతనం రూ.26 వేలివ్వాలి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కనీసవేతనం రూ.26 వేలివ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయకృష్ణ డిమాండ్ చేశారు.శుక్రవారం హైదరాబాద్ సీడీఎంఏ రాష్ట్ర కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు పట్టణంలోని మున్సిపల్ కార్మికులు తరలివెళ్లారు. తరలినవారిలో ఊదరి రామచందర్, బట్టు కొండయ్య, సిద్ధంకిశంకర్, బాబు, రేణుక,సత్యమూర్తి, వరమ్మ, శాంతమ్మ ఉన్నారు.

సంప్రదింపుల కమిటీలో ఎంపీ చామలకు చోటు దక్కడం హర్షణీయం

నవతెలంగాణ-రామన్నపేట



కేంద్ర టెక్స్‌టైల్స్, స్కిల్ డెవలప్మెంట్ మంత్రిత్వ శాఖలు ఏర్పాటు చేసిన సంప్రదింపుల కమిటీల్లో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి నియమితులు కావడం హర్షనీయమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పున్న రమేశ్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని అనేక గ్రామాలలో చేనేత వృత్తిదారులు ఉన్నారన్నారు. చేనేత వృత్తిపైనే ఆధారపడి అనేకమంది జీవన సాగిస్తున్నారని తెలిపారు. చేనేతరంగం అనేక సమస్యలను ఎదుర్కొంటుందని, చేనేత రంగాన్ని జీఎస్టి పరిధి నుంచి తొలగించేలా ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కేంద్రంతో చర్చించాలని కోరారు. సంప్రదింపుల కమిటీకి ఎంపీ చామలను నియమించడం పట్ల ఆయన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

జవాన్ కుటుంబానికి అండగా నిలిచిన తోటి జవాన్లు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



భువనగిరి పట్టణానికి చెందిన తాండ్ర రవికుమార్ ఐటీబీపీ 43 బెటాలియన్ హిమాచల్‌ప్రదేశ్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న జవాన్ రవి కుమార్ హైదరాబాద్‌లోని ఓ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఈనెల 21న మృతి చెందారు.ఆయనకు భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఐటీబీపీ తెలుగు జవాన్లు రూ.71 వేలు,రిటైర్డ్ ఐటీబీపీ జవాన్లు రూ.31వేలు,ఖమ్మం సీఏపీఎఫ్ రూ.10 వేలు ఇచ్చి ఆ కుటుంబానికి అండగా నిలిచారు.లక్ష రూపాయలకు పైగా సేకరించి భువనగిరి టౌన్ సీఐ సురేష్‌కుమార్, మాజీ సీఏపీఎఫ్ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందించారు.జవాన్ కుటుంబానికి అండగా నిలిచిన తోటి జవాన్లకు పలువురు ప్రశంసలు తెలియజేస్తున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, మండలంలో ఉన్న 40000 వేల ఎకరాల సాగుకు నేటికి రైతు బరోసా (రైతుబంధు) అందలేదని తక్షణమే రైతుభరోసా ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.వర్షాకాలంలో రైతులు పండించిన పంటను తక్షణమే కొనుగోలు చేయాలని కోరారు.వెంటనే ధాన్యం కొనుగోలుసెంటర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.శామీర్‌పేట రిజర్వాయర్ ద్వారా గ్రామాలను ప్రభుత్వమే సర్వే నిర్వహించి కాలువపనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

క్షయవ్యాధిపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో బీటుబీ, లివింగ్ బెడ్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్లు క్షయ వ్యాధిపై గ్రామస్తులతో అవగాహనా సదస్సు నిర్వహించారు. డాక్టర్లు అభిలాష, కరుణాకర్ మాట్లాడుతూ శుభ్రమైన ఆహార పదార్థాలు తినాలని కోరారు.ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని, అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు డాక్టర్లను సంప్రదించాలన్నారు.సొసైటీ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవ సహాయం,ఏఎన్ఎం జయ, సామాజిక సేవకులు శాలీం, కమలాకర్, ఏఎన్ ఎం మమత, అంగన్వాడీ టీచర్లు జనగాం సుధా పాల్గొన్నారు.



కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-చిట్యాల



మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేశ్ డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలని ,సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లే వారికి ఆయన జెండా ఊపి వాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు పాల లక్ష్మయ్య, బాకీ అండాలు,జడల నర్సింహా,జిట్ట నరేష్, రుద్రారం అండాలు, పాల యమున రమణ బోడ అలివేలు,దుర్గేష్,కళమ్మ, పోలే సైదులు,లింగస్వామి,పాల శంకర్, మేడి చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

జెమిలీ ప్రతిపాదనను వ్యతిరేకించండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాశ్

నవతెలంగాణ-పాలకీడు

జెమిలీ ఎన్నికల ప్రతిపాధనను వ్యతిరేకించాలని కోరుతూ కరపత్రాన్ని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాశ్ గుడుగుంట్లపాలెం గ్రామంలో శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలు, స్థానిక సంస్థలకు ఏకకాలంలో ఎన్నికలు జరగాలన్న రామ్నాథ్ కోవింద్ కమిటీ సిఫార్సులను, కేంద్ర క్యాబినెట్ ఇటీవల ఆమోదించిందని, మోడీ ప్రభుత్వ ప్రతిపాదనను ప్రజలందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. పంచాయతీలు, మున్సిపాలిటీకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదన, సమాఖ్య విధానంపై దాడిని మరింత స్పష్టం చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి, తోరికొండ వెంకటేశ్వర్లు, గుడ్డేటి నందయ్య, చెన్నయ్య పొలకాని వెంకన్న, రామిరెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

ఖాతాదారులకు సేవలందించడంలో బ్యాంకులు విఫలం

- రుణాల మంజూరులో కొర్రీలు
- అవసరానికి సొంత డబ్బు డ్రా చేయాలన్నా.. తీవ్ర అవస్థలు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలోని పలు బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో విఫలమవుతున్నాయనే విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. బ్యాంకులలో ఆన్లైన్ వ్యవస్థ ఉన్నప్పటికీ ఖాతాదారులకు సేవలందించలేక పోతున్నాయి. ఖాతాలు తెరవాలన్నా డబ్బు డ్రా చేయాలన్నా, చెక్కు బుక్ పొందాలన్నా, డిడిలు తీయాలన్నా వినియోగదారులు ఒక్కరోజు మొత్తం బ్యాంక్ చుట్టూ తిరగాల్సిన దుస్థితి దాపురించింది. సిబ్బంది తక్కువగా ఉండడంతో పాటు బ్యాంకులు ఇరుకుగా ఉండడంతో ఖాతాదారులు పలు ఇక్కట్లకు గురవుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రారంభించిన బ్యాంక్ అకౌంట్ల ద్వారానే ప్రజలకు చెల్లిస్తుంది. వినియోగదారులు డిడిలు తీసే సమయంలో కూడా నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం డిడికి అప్లైచేసిన తర్వాత బాధితుడి అవసరాన్ని అర్థం చేసుకోకుండా సాయంత్రం తాపీగా బ్యాంకులో డిడిలు తీసుకోబడవని అధికార్లు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతుంటారు. కనీసం బ్యాంకులో డిడిలు తీసుకోబడవని బోర్డు ఏర్పాటు చేయకుండా ప్రజలను తికమకమ పెట్టడం భావ్యమా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

అవసరానికి సొంత డబ్బు డ్రా చేయాలన్నా.. తీవ్ర అవస్థలు

ప్రజలు పెద్ద మొత్తం గల డబ్బును ఇంట్లో దాచిపెట్టుకొలేక బ్యాంకులలో భద్రపరుచుకుంటారు. వీటిని అవసరమైన సమయంలో డ్రా చేసుకుందామంటే తీవ్ర అవస్థలు పడాల్సిందే. ఖాతాబుక్కు తీసుకెళ్తే.. పాన్ కార్డు ఉండాలని, పాన్‌కార్డు కూడా ఉంటే చెక్కు బుక్కు ఉండాలంటూ.. తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. గతంలో ఒక బాధితుడు రూ.1.30 లక్షలు కోర్టులో కట్టాల్సి ఉండగా తన అకౌంట్లో గల డబ్బులు డ్రా చేయడానికి బ్యాంకుకు వెళ్లాడు. బ్యాంకులో అంత డబ్బులేదని ఖాతాదారులలో ఎవరైనా డబ్బు జమచేశాక ఇస్తామని బాధితుడితో నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. ఇదికాక మరుసటి రోజు కూడా మరొకరు తన అవసరాల నిమిత్తం రూ.15లక్షలు డ్రా చేయడానికి రాగా డబ్బులు లేవని సమాధానం రావడంతో



బాధితుడు అధికార్లపై ఆగ్రహం వ్యక్తంచేశాడు. స్పందించిన బ్యాంకు మేనేజర్ సమీపంలోనీ బ్రాంచి ఆఫీస్ నుండి డబ్బుతెచ్చి బాధితుడికి ఇచ్చాడు. కొన్ని బ్యాంకులలో డబ్బులు జమ చేయలన్నా విత్ డ్రా చేయడానికి కావాల్సిన ఓచర్లు కౌంటర్లలో దొరకక ఖాతాదార్లు పలు ఇక్కట్లకు గురవుతున్నారు. ఓచర్ల గురించి ప్రశ్నిస్తే అక్కడే ఉంటాయని అధికార్లు నిర్లక్ష్యమైన సమాధామిస్తూ ఖాతాదారులను మానసికంగా ఆందోళనకు గురిచేస్తున్నారు. ఇక పలు ప్రాంతాల్లో ఉన్న కొన్ని బ్యాంకులు ఇరుకైన స్థలంలో ఉండడం వల్ల పార్కింగ్ సరిగ్గా లేక రోడ్డుపైనే వాహనాలను నిలపాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. కొన్ని బ్యాంకుల్లో వాహనాల పార్కింగ్ లేకపోవడం, మరికొన్ని చోట్ల వాహనాల పార్కింగ్ ఇరుకుగా ఉండడంతో ఎందరోవి వాహనాలు చోరీకి గురైన సంఘటనలు కోకొల్లలు.

రుణాల మంజూరులో కొర్రీలు...

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ద్వారా నిరుద్యోగులు సబ్సిడీ లోన్లు పొందడానికి అర్హత సాధించినప్పటికీ బ్యాంకర్లు మాత్రం లోన్లు ఇవ్వకుండా తిప్పించుకుంటూ షూరిటీ, డిపాజిట్ అని తదితర కొర్రీలు పెడుతున్నారు. లబ్ధిదారులకు వివిధ రకాల నిబంధనలు విధిస్తూ వారికి రుణ మంజూరులో ఇబ్బందులు పెడుతున్నారు. అన్ని రకాల పత్రాలతో బ్యాంకు కు వచ్చిన ఏదైనా ఒక నిబంధన పెట్టి రుణం ఇవ్వకుండా అతడ్ని బ్యాంకు ల చుట్టూ నెలల తరబడి తిప్పించుకుంటూ ఉంటారు.పలు పథకాలకు సంబంధించిన సబ్సిడీ లోన్ల మంజూరు లో సంబంధింత శాఖ అధికారులు లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసి చేతులు దులుపుకొంటారు.అనంతరం లబ్ధిదారుడు రుణం మంజూరు కోసం బ్యాంకుల వెంట తిరుగుతూ కుస్తీ పట్టాల్సిన దుస్థితి నెలకొంది.చివరకు రుణం దక్కాలంటే ప్రభుత్వ ఉద్యోగి ష్యూరిటీ లేకపోతే ఇంటి డాక్యుమెంట్లు,ఖాళీ స్థలాల పత్రాలను బ్యాంకు కు మార్టిగేజ్ చేస్తేనే రుణం మంజూరు చేస్తున్నారు.ప్రజాప్రతినిధులు బ్యాంకర్లకు ఫోన్లు చేసి మాట్లాడిన రుణం మంజూరు అయ్యే పరిస్థితి కనిపించక చాలా మంది అవగాహన లేక ప్రయివేటు ఫైనాన్స్ కంపెనీల వద్దకు వెళ్ళి అధిక వడ్డీలకు డబ్బులు తెచ్చుకొని తిరిగి వాటిని చెల్లించలేక నరకయాతన పడుతున్నారు. ప్రభుత్వానికి సంబంధించిన సబ్సిడీ రుణాలను బ్యాంకు లలో తీసుకొని అభివృద్ధి చెందాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఊకదంపుడు ఉపన్యాసాలను ఇస్తున్నప్పటికి బ్యాంకులలో రుణాలు పొందడం అంతా ఈజీ కాదనేది తెలుస్తోంది.

అధికారుల నిర్లక్ష్యం..

ట్రెజరీ నుండి చెల్లింపులకు సంబంధించి ఏ పనైనా త్వరితగతిన చేయడం లేదని ఉద్యోగస్తులు వాపోతున్నారు. ఇదీగాక ఎటిఎంలలో డబ్బులు అయిపోయిన వెంటనే డబ్బు పెట్టేపరిస్థితిలేదు. అదేవిధంగా కొన్ని ఎటిఎంలలో నకిలీ నోట్లు కూడా బయటికి వచ్చిన సంఘటనలు ఇటీవలె కొన్ని చోట్ల చోటుచేసుకున్నాయి. అత్యవసర అవసరాల కోసమని ఎటిఎం తీసుకున్న ఖాతాదారుల బాధలను అధికార్లు పరిగణలోకి తీసుకోకపోవడం విచారకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కోసం బ్యాంకులోకి వెళ్ళితే అక్కడ ఏ ఒక్కరూ కూడా పట్టించుకోని పరిస్థితి నెలకొంది. చేసేది లేక వినియోగదారులు అక్కడే విధులు నిర్వహిస్తున్న బ్యాంకు భద్రత సిబ్బంది సహాయం తీసుకొని సమస్యలను పరిష్కరించుకుంటున్న పరిస్థితులు మెజార్టీ బ్యాంకులలో నెలకొన్నాయి.ఇదిగాక డబ్బులు జమ చేసేందుకు, డ్రా చేసేందుకు గాను కొన్ని బ్యాంకులలో ఒకటి, రెండు కౌంటర్లే పెట్టడంతో ఖాతాదారులు బారులుగా లైన్లలో నిలబడి గంటల కొద్దీ ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బ్యాంకులలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి, హెల్ప్ లైన్లు పెట్టి ఖాతాదారుల సందేహాలను నివృత్తిచేయాలని పలువురు. కోరుతున్నారు. అదేవిధంగా ఖాతాదారులు,వినియోగదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారికి మెరుగైన సేవలు అందించాలని పలువురువిజ్ఞప్తి చేస్తున్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులన్నీ పది రోజుల్లో పూర్తి చేయాలి

- అధికారులు, సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావడం తప్పనిసరి
- నిత్యం ప్రతి ఎంపీడీవో కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలి
- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



గ్రామీణ, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో వారం, పది రోజుల్లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులన్ని పూర్తిచేయాలని కలెక్టర్ సి నారాయణరెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టర్ కార్యాలయం నుండి మండలాల ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తదితరులతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాలలో పారిశుధ్యం, వన మహోత్సవం కింద నాటిన మొక్కల సంరక్షణ, తాగునీరు, విద్యుత్తు తదితర పనులు నిరంతరం నిర్వహించేలా చూడాలని, గ్రామ, మండల స్థాయి అధికారులు, సిబ్బంది ప్రతిరోజు సకాలంలో విధులకు హాజరు కావడం తప్పనిసరి అని, ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఎంపీడీవో వారి పరిధిలో ప్రతిరోజు 2 లేదా 3 ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి. అక్కడ ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఇప్పటివరకు వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు తక్కువగా జరిగాయన్నారు. పత్తి రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కన్నా తక్కువగా అమ్ముకోకుండా తేమ ఎక్కువగా లేకుండా పత్తిని ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలన్నారు. సోసియో ఎకనామిక్స్ సర్వే కి సంబంధించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, నవంబర్ మొదటి వారంలో రాష్ట్ర బీసీ కమిషన్ జిల్లాలో సోషియో ఎకనామిక్ సర్వే పై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పలువురు మండలాల ప్రత్యేక అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం, మొక్కల పెంపకం, గ్రామపంచాయతీల ద్వారా నిర్వహించే అన్ని కార్యక్రమాలు మెరుగయ్యాయని, గ్రామాల్లో జ్వర కేసులు నమోదు కావటం లేదని, షెగ్రిగేషన్ షెడ్లు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాల నిర్వహణ బాగుందని, రహదారులకు ఇరువైపుల నాటే మొక్కలు, సంస్థలలో మొక్కలు బాగున్నాయని తెలిపారు. స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మండలాల్లోనూ, గ్రామాల్లోనూ ఇదే ఒరవడిని కొనసాగించి ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించే విధంగా కృషి చేయాలని సూచించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాలసదన్‌కు చిన్నారి

- నవతెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణ-నాంపల్లి

తల్లిదండ్రులకు తెలియకుండా బిడ్డను అమ్మకం అని శుక్రవారం నవతెలంగాణ దినపత్రికలో ప్రచు రితమైన వార్తకు స్పందించిన జిల్లా బాలల పరిరక్షణ అధికారులు చిన్నారి వర్షికను శుక్రవారం సాయంత్రం బాలల సదన్ కు తరలించారు. పూర్తి వివరాల ప్రకారం నాంపల్లి మండలంలోని గట్ల మల్లేపల్లి గ్రామానికి చెందిన మలిగిరెడ్డి సైదిరెడ్డి (34) భార్య దీపిక అనారోగ్యంతో కొంతకాలంగా ఆమె తల్లి గారి ఇంటి వద్ద హైదరాబాదులో ఉంటుండగా, సైదిరెడ్డి తన మూడు సంవత్సరాల కూతురుతో వర్షిక తో కలిసి గ్రామంలో ఉంటున్నాడు. నెల రోజుల క్రితం తన కూతురు వర్షిక ను సైదిరెడ్డి తల్లి, చెల్లెలు తీసుకువెళ్లి ఎక్కడ ఉంచారో చెప్పకుండా ఇబ్బంది పెట్టడంతో తన కూతురును చూపించకుండా అమ్ముకున్నారనే మనోవేదనతో మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు సైదిరెడ్డి మృతితో అతని తల్లిని, చెల్లిని నిలదీయడంతో వారు ఆ చిన్నారిని బుధవారం గ్రామానికి తీసుకొచ్చారు. సైదిరెడ్డి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం గ్రామంలో గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. ఇదే విషయం శుక్రవారం నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితం కావడంతో స్పందించిన అధికారులు పోలీసుల సహాయంతో గట్ల మల్లేపల్లి గ్రామానికి చేరుకొని మృతుడు సైదిరెడ్డి నివాసానికి వెళ్లి అతని తల్లిదండ్రులు, భార్యతో మాట్లాడి సాయంత్రం చిన్నారి వర్షికను జిల్లా బాలల సదన్ కు తీసుకువెళ్లారు.



చిన్నారిని తరలిస్తున్న వాహనం...

అధిక ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వాలు విఫలం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఇటీవల కాలంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పెరుగుతున్న ధరలను అదుపు చేయడంలో విఫలమ య్యాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున వి మర్శించారు. నల్లగొండ మండలం రసూల్ పురం గ్రామంలో శుక్రవారం ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశం దొండ కృష్ణారెడ్డి అధ్యక్షతన ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ కూరగాయల నిత్యావసరాలు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. ప్రభు త్వాలు కేవలం ఎన్నికల సందర్భంలో మాత్రమే ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తామని హామీలిచ్చి ఎన్నికల అనంతరం విస్మరిస్తు న్నాయన్నారు. గ్రామాలలో రోడ్ల సౌకర్యం కల్పించాలని, వర్షాలకు గుంటలు పడి కనీసం నడిచే స్థితి లేదని అన్నారు. వెంటనే నిధులు కేటాయించి గ్రామీణ ప్రాంత రోడ్లను మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఐకేపీ కేంద్రాలు ప్రారంభించడం సరిపోదని , నేటికీ ఒక్క గింజ కూడా కొనలేదని అన్నారు. పత్తికి మద్దతు ధర ఇవ్వాలని, తడిసిన వరి పత్తిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి నలపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు దొండ కృష్ణారెడ్డి, గ్రామ కార్యదర్శి సైదులు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో కంది, వరి, పత్తి పంటలను ఏరువాక కేంద్రం, భువనగిరి ప్రధాన శాస్త్రవేత్త, డాక్టర్ బి.అనిల్ కుమార్, ఇక్రిసాట్ శాస్త్రవేత్తలు శుభమ్, బాలరాజు సందర్శించారు. శుక్రవారం జిల్లాలో నిమోటకొండూరు, భువనగిరి మండలంలోని వీరవెల్లి, కూనూరు గ్రామాలలో పంటలను పరిశీలించారు. పూత దశలో ఉన్న కందిని మారుకా మచ్చల పురుగు ఆశించిందన్నారు.లద్దె పురుగులు ఆకులను, పువ్వులను కలిపి గూళ్లుగా చేసి మొగ్గలను తింటూ నష్టం కలిగిస్తున్నాయనీ, మారుకా మచ్చల పురుగు నివారణకు, ఎకరాకు 150 మి.లీ నొవాల్యురాన్ లేదా 400 మి.లీ ప్రొఫెనోఫాస్ ను పిచికారి చేయాలనీ సూచించారు.పత్తిలో పండాకు తెగులు వలన ఆకులు ఎర్రబడి, ఎండి రాలిపోతుందని, పండాకు తెగులు నివారణకు, లీటరు నీటికి 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేటును 10 గ్రాముల యూరియాతో కలిపి పిచికారీ చేయాలన్నారు. వరిలో కాటుక తెగులు ఆశించిడం వలన కంకిలో పసుపురంగు గింజలు ఏర్పడు తున్నాయన్నారు. కాటుక తెగులు నివారణకు, ఎకరానికి 200 మి.లీ. ప్రొపికొనజోల్ లేదా 200 గ్రాముల కార్బెండజిమ్‌ను పిచికారీ చేయాలన్నారు.ఈ క్షేత్ర సందర్శనలో అభ్యుదయ రైతులు కంచి మల్లయ్య, బుగ్గా వెంకటేశ్, ఎల్లారెడ్డి, యాదయ్య, హైదరాబాద్ వ్యవసాయ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

రైతులు ధాన్యానికి మద్దతు ధర పొందాలి

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-మోత్కూర్



రైతులు తమ ధాన్యాన్ని దళారుల వద్ద తక్కువ ధరకు అమ్ముకొని మోసపోవద్దని తుంగతుర్తి ఎమ్మెల్యే, సామేల్ అన్నారు. శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ౖతులు పండించిన ప్రతి గింజనూ రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ పేలపుడి వెంకటేశ్వర్లు,మార్కెట్ కార్యదర్శి, మహేశ్వర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి,అవిశెట్టి అవిలుమల్లు, పట్టణఅధ్యక్షులు గుండాగోని రామచంద్రు, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలు

నవతెలంగాణ-అర్వపల్లి

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలైన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. అర్వపల్లి ఎస్సై సిహెచ్ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. జాతీయ రహదారి 365 తానంచర్ల సిరోంచ నుండి హైదరాబాద్ వైపు వెళుతున్న ఐచర్ వాహనం ముందు వెళుతున్న వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ కేతవత్ కల్యాణ్‌కు గాయాలైనాయి. అదే సమయములో పెట్రోలింగ్ డ్యూటీ లో ఉన్న ఏఎస్ఐ రాములు, హెూమ్ గార్డ్ నాగయ్యలు వాహనాన్ని తనిఖీ చేయగా.. ఎలాంటి అనుమతి లేకుండా 56 పశువులు (40 ఆవు దూడలు, 16 కోడె దూడలు) అక్రమ రవాణా నిర్వహిస్తున్నట్లు గుర్తిచారు. వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-మోత్కూర్

పట్టణంలో రోడ్డు నిర్మాణపనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డుపై దుమ్ముతో రాజన్నగూడెం ప్రజలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతిరోజు రోడ్డుపై దుమ్ము లేవకుండా నీరు పోయించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్‌చైర్మెన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ స్పీకర్‌ని కలిసిన చెరుకు లింగం గౌడ్

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ మాజీ స్పీకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనా చారిని శుక్రవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేతగా బాధ్యత స్వీకరించినందుకు ఆయనను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

మంత్రి కోమటిరెడ్డి ని విమర్శిస్తే ఊరుకునేది లేదు

నవతెలంగాణ-నకిరేకల్

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గాజుల సుకన్య హెచ్చరించారు. శుక్రవారం స్థానికంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మంత్రి కోమటిరెడ్డి నిపరుష పదజాలంతో విమ ర్శించడాన్ని ఆమె తప్పుబట్టారు. తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవిని సైతం లెక్కచేయకుండా రాజీనామా చేసిన ఉద్యమ నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అలాంటి నాయకుని పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. కిషోర్ మాట్లాడే అసభ్యకరమైన భాషను మార్చుకోవాలన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక అసత్య ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు.

భోగవెల్లి సునీత మెమోరియల్ ఫౌండేషన్ చేయూత

- రూ 3 లక్షల విలువగల టేబుల్స్, చైర్స్, రాక్స్, స్టడీ మెటీరియల్ బుక్స్
- మాజీ సర్పంచ్ వెంకటరమణ చౌదరి (బాబి) దాతృత్వంలి...

నవతెలంగాణ-మిర్యాలగూడ



మాజీ సర్పంచ్ భోగవెల్లి వెంకటరమణ చౌదరి (బాబి) దాతృత్వంతో మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులకు మెరుగైన మౌలిక సౌకర్యాల కల్పనకు ముందుకు వచ్చారు. మూడు నెలల క్రితం దోమల బెడదతో బీసీ గురుకుల పాఠశాల విద్యార్థునులు ఇబ్బందులు పడుతున్నారన్న విషయం మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ వెంకటరమణ చౌదరి (బాబీ) దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. స్పందించిన వెంకటరమణ పాఠశాలలను సందర్శించారు. పాఠశాలలోని అన్ని తరగతులలో చూడగా ఫ్యాన్లు లేక దోమల బెడద ఇబ్బందు పడుతున్న విషయాన్ని గ్రహించి సుమారు రూ. లక్ష ఆర్థిక సహాయంతో అన్ని తరగతుల గదులకు అవసరమైన ఫ్యాన్లను అమర్చారు. ఇదే సమయంలో బీసీ గురుకుల పాఠశాలలో సరైన స్టడీ మెటీరియల్, బుక్స్ లైబ్రరీలో లేవని, అనువైన టేబులు, రాక్స్, చైర్స్ లేవనే విషయాన్ని కొందరు విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకురాగా, ఆ సమస్యను సైతం అతి త్వరలోనే పరిష్కరిస్తానని ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం మహాత్మ జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రీజినల్ కో ఆర్డినేటర్ (ఆర్ సి ఓ) సంధ్య గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మండల విద్యాధికారి బాలునాయక్, పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో ఫౌండేషన్ చేయూతతో రూ.2 లక్షల విలువగల టేబుల్స్, చైర్స్, రాక్స్ అందజేశారు. మరో లక్ష రూపాయలు విలువగల స్టడీ మెటీరియల్స్, బుక్స్, మాజీ సర్పంచ్ వెంకటరమణ చౌదరి (బాబీ) అందజేశారు. మాజీ సర్పంచ్ బాబి దాతృత్వాన్ని బీసీ గురుకుల ఆర్సిఓ, ప్రిన్సిపాల్స్ , ఎంఈఓలు అభినందించి శాలువాలతో.. ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వ గురుకుల పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలకు తోడుగా స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాల అందించి మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బాబీ సేవలు అభినందనీయమని గ్రామస్తులు పలువురు పేర్కొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలి

నవతెలంగాణ-మోటకొండూర్



విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడంతోపాటు మంచి విద్యను కూడా అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గం గాధర్ అన్నారు. శుక్రవారం మోటకొండూర్‌లోని మహాత్మా జ్యోతిభాపూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన వసతి సదుపాయాలు, విద్యాబోధన, మెనూ తదితర విషయాలను పాఠశాల ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థుల చదువు తీరును పర్యవేక్షించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. వంటగదిని తనిఖీ చేసి తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రభుత్వపరంగా వారికి అందించిన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌ను పరి శీలించారు. కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని సం దర్శించి సదుపాయాల పరిశీలించడం జరిగింది. స్టోర్ రూమ్‌లోని ఉంచిన సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. అత్యవసర వస్తువుల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు.మౌలికవసతుల పరంగా పాఠశాలలు సముచితమైన స్థాయి కలిగి ఉండాలన్నారు. తాగునీరు పారిశుధ్య పనులు వంటి మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. గతేడాది విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణతశాతం పొందినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గాడి తప్పుతున్న.. గ్రామపాలన!

- గ్రామాల్లో ఎక్కడ చూసినా ఇండ్లమధ్య పిచ్చి మొక్కలు

నవతెలంగాణ-పెద్దవూర



గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన గాడితప్పింది. సర్పంచుల పదవికాలం ముగి యడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారుల పాలన తీసుకొచ్చింది. ప్రజలు మాత్రం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా పిచ్చిమొక్కలు దర్శనమిస్తున్నాయి. మండలంలో 26 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఒకటి, రెండు మినహా పంచాయతీలలో రోడ్ల వెంట కంప చెట్లు,పిచ్చి మొక్కలు తొలగించలేదు. దాంతో మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయి.

నిరూపయోగంగా వున్న గడ్డికోత యంత్రాలు.

గ్రామాల్లో ఎక్కడ చూసినా ఇండ్లమధ్య పిచ్చి మొక్కలు

సర్పంచ్‌ల పాలన లేక ప్రజల సమస్యలు పరిష్కరం కావడం లేదు. గ్రామల్లో ఎక్కడా కూడా గడ్డి మందుపిచికారీ చేసి, పిచ్చి గడ్డని తొలగించిన పాపాన పోలేదు. అంతే గాక గడ్డి కొతయంత్రాలు గ్రామపంచాయతీలకు పంపిణీ చేసి నెలరోజులు దాటినా కొన్ని పంచాయతీలు మినహా ఎక్కడ కూడా యంత్రాలు ఉపయో గించలేదు. దీంతో అవి నిరూప యోగంగా వున్నాయి. గ్రామాల్లో ఇండ్ల మధ్య అక్కడక్కడ ఖాళీ స్థలాలలో వర్షాలకు గడ్డి మొక్కలు కంపచెట్లు పెరిగి ప్రజలు దోమలతో జ్వరాల బారిన పడుతున్నారు. అంతేగాక ఇండ్ల పక్కన కాళీ ప్రదేశాల్లో కంపచెట్లు పెరిగి పాములు, తేళ్లు ఇండ్లలోకి వస్తున్నాయని నాయినవానికుంట గ్రామస్తులు చెపుతున్నారు. గ్రామాల్లో మురుగు నీళ్లు ఇండ్ల ముందునుంచి జాలువారుతుంది. దురవాసనతో ప్రజల తట్టుకోలేక పోతున్నారు. గ్రామాలు అభివృద్ధి జరగాలంటే సర్పంచ్ ఎన్నికలు త్వరితగతిన నిర్వహించాలని పలు గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.

పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమం

నవతెలంగాణ-సూర్యాపేట

పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక ఎస్పీ కార్యాలయ ఆవరణలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీసు విధులు, విధానాలు వివరించారు. ఆయుధ ప్రదర్శన చేసి సమాజంలో శాంతి భద్రత రక్షణలో ఆయుధాల వినియోగం గురించి తెలిపారు. కేసుల దర్యాప్తులో క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్స్ విభాగం, డాగ్ స్క్వాడ్ విధులు, బాంబ్ స్క్వాడ్ విధుల గురించి వివరించారు. మహిళల రక్షణలో షీ టీమ్స్ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి లు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి,ఎఆర్ డిఎస్పీ నరసింహ చారి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్,అరై నారాయణ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెల్మగూడెంను సందర్శించిన మండల ప్రత్యేక అధికారి

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోనివెల్మగూడెం గ్రామ పంచాయతీని మండల ప్రత్యేక అధికారి రాజ్‌కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలోని రిజిస్ట్రర్లు, అంగన్వాడీ సెంటర్, క్రిమిటోటోరియం, వర్మీ కంపోస్టు, ప్లానిటో రియం, పల్లె ప్రకృతీ వనాలను, నర్సరీ, క్రీమిటోరియం,మినీ ఆరోగ్య కేంద్రం, జెడ్పిహెచ్ఎస్ పరిసరాలను, తరగతి గదులు, ప్రాథమిక పాఠశాల,పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ కార్యదర్శులు సమయపాలన పాటించాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. మిషన్ భగీరథనీళ్ల,పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమాదేవీ, ఎంపీఓ సుధీర్ కుమార్, కార్యదర్శి ముంతాజ్, జెడ్పీహెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు చీదెళ్ల శ్రీనివాస్, ఏపీఓ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం అంజలి, ఆశావర్కర్లు, పాల్గొన్నారు.

దొడ్ల ఉషయ్య సేవలు మరువలేనివి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

అంకిరెడ్డిగూడెం గ్రామంలో దొడ్ల ఉషయ్య ప్రథమ వర్ధంతి ఆయన నివాసం వద్ద శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండి.పాషా మాట్లాడారు.దొడ్ల ఊశయ్య గారు తాను బతికినంత కాలం ఎర్రజెండా చేత పట్టుకొని ఎర్ర జెండా తీసుకున్న కార్యక్రమాల్లో తూచా తప్పకుండా నిర్వహించి వారిలో మొదటి వారీగా పని చేశారన్నారు.ఉషయ్య నిరంతరం పనిచేసేవాడని ఆయన అకాల మరణం ఆయన కుటుంబానికి పార్టీకి తీరనిలోటని తెలిపారు. .ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు,సీపీఐ(ఎం) అంకిరెడ్డి గూడెం కార్యదర్శి భీమనగోని బాలరాజు, మండల నాయకులు గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి వారి సతీమణి,ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు దొడ్ల అండాలు, దొడ్ల రమేష్, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

'అన్ని దానాల్లో వైద్య దానం గొప్పది'



నవతెలంగాణ-చిలుకూరు

అన్ని దానాల కన్నా వైద్య దానం గొప్పదని నేషనల్ అవార్డు గ్రహీత డాక్టర్ జానకిరామ్ అన్నారు. శుక్రవారం మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన డాక్టర్ జానకిరామ్ కేంద్ర ఆరోగ్య వైద్యశాఖ మంత్రి జీతూలాల్ చేతుల మీదగా అవార్డు అందుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. ఢిల్లీలో ఆర్గనైజేషన్ కమిటీ ఎన్ హెచ్ డబ్ల్యు ఏఎస్ఈబిఏ నేషనల్ హెల్త్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ సమితి 2024 హెూటల్ రాడిసన్ బ్లూ ద్వారకాలో అవార్డు ప్రధాన ఉత్సవం గౌతమ్ ఆధ్వర్యంలో జరిగిందన్నారు. వైద్యులను దేవుడితో సమానంగా కొలుస్తారన్నారు. ఈ వృత్తిలో కొనసాగుతున్నందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

యాదవుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-చింతపల్లి

యాదవుల సమస్యలను పరిష్కరించాలని మాజీ జెడీటీసీ జంగిటి నరసింహయాదవ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన యాదవ సంఘం సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 27న స్థానిక సాయిసుమంగళీ గార్డెన్‌లో అఖిలభారత యాదవ సంఘం అధ్యక్షుని ఎన్నిక కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. మండలంలోని గ్రామ గ్రామం నుండి భారీ సంఖ్యలో యాదవ సోదరులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్ల వెంకటయ్య యాదవ్,దాసరి శ్రీనివాస్ యాదవ్, శివర్ల రమేష్‌యాదవ్, పల్ల వెంకటయ్యయాదవ్, గుణమోని కొండల్‌యాదవ్, దాసరి నిరంజన్ యాదవ్, రాములుయాదవ్, ముడిగా వెంకటయ్యయాదవ్, దాసరి రాజుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.



వణికిస్తున్న అతిసార వ్యాధి

- అతిసార వ్యాధితో ఇద్దరు మృతి
- ప్రభుత్వాస్పత్రిని వదిలి ప్రయివేటు బాటపట్టిన బాధితులు
- కదిలి వచ్చిన జిల్లా వైద్యబృందం

నవతెలంగాణ-చింతలపాలెం

గ్రామంలో అతిసార వ్యాధితో వణికిపోతున్నారు. గత 20 రోజులుగా అతిసార వ్యాధి గ్రామంలో ప్రభలినా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అధికారులు వస్తున్నారు కొన్ని బోర్ల నీటి షాంపిల్ తీసుకుని వెళుతున్నారు. కాని వాటిని నిర్ధారణ చేయలేదు. గురువారం రాత్రి ఒక్క రోజే కొద్ది గంటల్లోనే ఇద్దరు మృతి చెందారు. ఒకరు మనప్రగతి విలేకరి గొంగరెడ్డి శేశిరెడ్డి, ఇంకొకరు చింతల వీరభద్రి. సూర్యాపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు. మరి కొంతమంది ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారని,



ఆస్పత్రి సిబ్బంది అసలు పట్టించుకోవడంలేదని బంధువులు కన్నీరు పెట్టుకుంటున్నారు.

ఏఎన్ఎం, ఆశ వర్కర్ల సహాయంతో సెలైన్ బాటిల్ ఇంజక్షన్ మాత్రమే వేస్తున్నారని, ఇంజక్షన్ కి కావాల్సిన చిరంజీ, సూదులను పేషెంట్ తరపున వారు కొనుగోలు చేసి తీసుకోవాలని చిట్టీలు రాసి ఇస్తున్నారని, 24 గంటలుగా డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని, డాక్టర్లను అందుబాటులో ఉంచాలని దీనిపై అధికారులు స్పందించి సరిపడా వైద్య సిబ్బంది నియమించాలని వేడుకుంటున్నారు. ఇప్పటి వరకూ సుమారు 60, 70 మంది ఈ వ్యాధి వచ్చి ఉంటుందని ప్రయివేటు హాస్పిటల్ కి వెళ్ళిన వారికి వ్యాది తగ్గి ఇంటికి చేసుకున్నారని, కాని గవర్నమెంట్ హాస్పిటల్‌కి వెళ్ళి ఇద్దరు చనిపోవడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.

గురువారం రాత్రి ఒక్క రోజే ఇద్దరు చనిపోవడంతో శుక్రవారం మెడికల్ క్యాంపుకి రోగులు తగ్గి, గవర్నమెంట్ వైద్యులపై, గవర్నమెంట్ హాస్పిటల్ పై నమ్మకం లేక ప్రయివేటు హాస్పిటల్ వైపు మొగ్గు చూపి ప్రయివేటు హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు. గురువారం 19 మంది మెడికల్ క్యాంపుకి రాగా, శుక్రవారం 6 గురు మాత్రమే మెడికల్ క్యాంపుకి వచ్చారంటే దీన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు. దీంతో జిల్లా బృందం శుక్రవారం గ్రామానికి వచ్చి మేజర్‌గా ఉన్న బజార్లలో మంచినీటి బోరులను తాత్కాలికంగా క్లోజ్ చేయాలని, వారికి మల్కాపురం నుంచి మిషన్ భగీరథ నీళ్లను ట్యాంకర్ల సహాయంతో సరఫరా చేస్తామని, అప్పటివరకు ప్రజలు కాచి చల్లార్చిన నీరు తాగాలని కోరారు. ఊరిలో ఉన్న 36 బోర్ పాయింట్ నుంచి శాంపిల్స్ తీసుకున్నామని, వాటిని హైదరాబాదులోని ల్యాబ్స్ పంపిస్తామని అంతవరకు అధికారులు మంచినీటి సరఫరా చేస్తారని తెలిపారు. అంతేకాకుండా చింతలపాలెంలో మిషన్ భగీరథ ఇంటింటికి ఎందుకు రావడం లేదో ప్రతిదీ నోట్ చేసుకున్నామని అది కలెక్టర్‌కి తెలుపుతామని జడ్పీ సీఈఓ అప్పారావు తెలిపారు.

ఈనెల 16 నుండి ఇప్పటివరకు 42 మంది పేషెంట్లుకు డయేరియా వచ్చిందని, పది మందిని హుజూర్నగర్ ఏరియా హాస్పిటల్‌కి పంపించామని అక్కడినుండి ఇద్దరని సూర్యపేట (శేషిరెడ్డి, వీరభద్రం) సూర్యపేట పంపించడం జరిగిందని వైద్య అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు డిపిఓ నారాయణరెడ్డి, డిఎంహెచ్వో కోటచలం, సర్వేలెన్సు ఆఫీసర్ నాజియా, డిప్యూటీ డిఎంహెచ్ఓ నిరంజన్, ఆర్డబ్ల్యూఎస్ డిఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ అధికారులు, తాసీల్దార్ సురేందర్రెడ్డి, ఎంపీడీవో భూపాల్రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసేంతవరకు పోరాటం

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేశ్, శంకర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎంతోకాలంగా పెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేసే వరకు పోరాటం ఆగదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ హెచ్చరించారు. స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట పుస్తకాలు చదువుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రూ.8300కోట్ల స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ, ఇంటర్మీడియట్, పారామెడికల్ కళాశాల యజమాన్యాలు స్వయంగా కళాశాలలు మూసివేసి ఆందోళనలు చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రపోతుందా అని ప్రశ్నించారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు అందించే స్కాలర్‌షిప్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల కపట ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఆలోచించి పెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని, లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, కిరణ్, మున్నా జోసెఫ్, నవదీప్, కిరణ్, స్పందన, సన్ని, వంశీ, రాకేష్, ప్రశాంత్, వేణు, పవన్, తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం డీటీ ప్రశాంత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10ఏండ్ల పరిపాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా రంగాన్ని పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా నిర్వీర్యం చేస్తుందన్నారు. వెంటనే ప్రభుత్వంపెండింగ్ లో ఉన్నటు స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం డివిజన్ అధ్యక్షులు రామావత్ లక్ష్మణ్ నాయక్, డివిజన్ ఉపాధ్యక్షులు పొట్ల రాకేష్, మండల అధ్యక్షులు నేర్లపల్లి జై చరణ్, జొన్నలగడ్డ చరణ్ శరత్ ,ఆంజనేయులు, ఇద్ది రాములు, సరస్వతి ,మౌనిక ,ఆరాధ్య, జ్యోతి, హారిక, అంజలి పాల్గొన్నారు.

వేములపల్లి : స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్ కోరారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రూ.8300 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కార్తీక్, శివ, మనీ, సాయి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : పెండింగ్‌లో స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ గగులోతు ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం డివిజన్ కార్యదర్శి ముసుకు రవీందర్ మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ, ఇంటర్మీడియట్,పారామెడికల్ కళాశాల యజమాన్యాలు స్వయంగా కళాశాలలు బంద్ పెట్టి ఆందోళనలు చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రపోతుందని ఆరోపించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందించే స్కాలర్‌షిప్ విషయంలో ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తుందని అన్నారు. వెంటనే స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు,డి స్వామి, గోపిచంద్, సతీష్,లింగస్వామి పాల్గొన్నారు.



నల్లగొండలో...



కొండమల్లేపల్లిలో..

రైతులకు ఆర్థికభారం తగ్గించాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తూర్పార పడితేనే నాణ్యమైన గ్రేడ్‌గా పరిగణిస్తామనే నిబంధనతో రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని వడ్లు తూర్పార పట్టే నిబంధనను ఎత్తివేసి రైతులకు న్యాయం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ విషయమై శుక్రవారం రైతుసంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ లాల్‌బహుదూర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలుకేంద్రాల్లో వడ్లు పట్టాలనే నిబంధనతో కూలీలు దొరక్క జేసీబీ, ఫ్యాన్ కిరాయితో అదనపు ఆర్థికభారం మోయాల్సి వస్తుందన్నారు.ఇతర జిల్లాల్లో లేని నిబంధన యాదాద్రి భువనగిరి జిల్లాలోని పెట్టడం సరికాదన్నారు.వడ్లు పట్టాలనే నిబంధన పెట్టడంతో తక్కువ ధరకు ఇప్పటికే రైతులు దళారులకు అమ్ముకొని నష్టపోవడం జరుగుతుందన్నారు.మండలంలో ధాన్యం కొనుగోలువేగవంతం చేసి లారీల కొరతను నివారించాలన్నారు.ప్రతి బస్తాకు 750గ్రాముల బస్తాతూకం జోకాలని నిబంధనలను తుంగలో తొక్కి ఒకటి నుండి రెండు కేజీల వరకు అదనంగా జోకడం మూలంగా ప్రతి క్వింటాల్‌కు మూడు కేజీల వరకు రైతులు నష్టపోవాల్సి వస్తుంద తెలిపారు. ఇది రైతులను దోపిడీ చేయడమేనని పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు గన్నబోయిన విజయభాస్కర్, మండల నాయకులు బల్గూరి అంజయ్య, గాదె నరేందర్, అంబటి సురేందర్‌రెడ్డి, నాగటిఉపేందర్, దోమలపల్లి నరసింహ, ఏళ్ల అనుగ్రహరెడ్డి, వల్లమళ్ల రమేష్, ఎర్ర రవీందర్, ఆవనగంటి నర్సింహ, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.



27 న భువనగిరి పట్టణ మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ- భువనగిరిఅర్బన్

ఈనెల 27 ఆదివారం రోజున వెన్నెల కళాశాల ఆడిటోరియంలో నిర్వహించనున్న, భువనగిరి పట్టణ 13వ మహాసభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ కోరారు. శుక్రవారం స్థానిక పట్టణ కేంద్రంలోని ఆపార్టీ పట్టణ కార్యాలయంలో పార్టీ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు పంటలకు సంబంధించిన రైతు భరోసా కింద డబ్బులు వెంటనే విడుదల చేసి రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిన అధికారంలోకి వచ్చిన తర్వాత అమలులో మాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించి ప్రజలపై భారాల మోపితే జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బందెల ఎల్లయ్య,వనంరాజు, పట్టణ నాయకులు చింతల శివ, ఈర్ల రాహుల్ పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళన ఆగదు

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-అడ్డగూడూరు

మూసీ నదిని శుద్ధి చేసి మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు కాలుష్యం నుండి విముక్తి కలిగించాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన లక్ష్యం, ఎవరు అడ్డొచ్చినా మూసీ నది ప్రక్షాళన ఆగదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.అడ్డగూడూరు మండల పరిధిలో మానాయికుంట గ్రామంలో ఆదివారం 27 న జరగనున్న తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి మూసి పునర్జీవన కొరకై సమావేశ సభ ప్రాంగణా స్థలాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ: మూసి ప్రక్షాళన కోసం గత ప్రభుత్వం 25 వేల కోట్ల రూపాయలు కేటాయించి దానికోసం మూసీ రివర్ కార్పొరేషన్ సంస్థను ఏర్పాటు చేసి కాలక్షేపం చేసిందన్నారు. మూసీ నదిని శుద్ధిచేసి పునర్జీవనం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు.మూసీ పరిసర పరివాహక ప్రాంత ప్రజలకు మూసీ నది ప్రవాహంతో వేలాది ఎకరాల పంట పండుతుందన్నారు.వెనుకబడిన తుంగతుర్తి నియోజకవర్గాన్ని రానున్న మూడేండ్లలో రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉంచడమే తన ప్రధాన లక్ష్యమన్నారు, నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు 310 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేశామన్నారు. అడ్డగూడూరు మండలంలో ఐటీఐ కాలేజీ, 50 ఎకరాలలో పతంజలి ఫ్యాక్టరీ నిర్మించబోతున్నామని తెలిపారు. శాలిగౌరారం, మోత్కూర్,అడ్డగూ డూర్ మండలాల పరిసరాల రైతులు ఈనెల 27న జరిగే మూసీ పునర్జీవన సమావేశానికి పదివేల మందితో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, ఇటికాల చిరంజీవి, వల్లంబట్లరవీందర్, బొమ్మగాని లక్ష్మయ్య, కొమ్ము సత్యనారాయణ,నిమ్మని గోటి జోజి, పాశం సత్యనారాయణ, గూడెపుపాండు, బాలెంల సైదులు, బాలంలవిద్యాసాగర్, కడారి రమేష్, బాలెంల సురేష్, గూడెపుబాబు, నర్సిరెడ్డి,గంగరాజు, గంగయ్య, శ్రీను, వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, మండల నాయకులు పాల్గొన్నారు.



కొడుకుల వద్దకు తల్లిని చేర్చిన కలెక్టర్

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-మిర్యాలగూడ



సాక లేక కన్నతల్లిని కొడుకులు ఇంటి నుంచి గెంటేసిన సంఘటనపై ఇటీవల నవతెలంగాణలో వచ్చిన కథనానికి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి స్పందించారు. కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో దామచర్ల మండలం కొండ్రపోలు గ్రామానికి చెందిన వృద్ధురాలైన తౌడోజు లక్ష్మమ్మ ఆమె కుమారులైన నరసింహ చారి వినోదాచారిని పిలిచి కౌన్సిలింగ్ నిర్వహించారు. తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం 2007 ప్రకారం వయోవృద్ధురాలని నిర్లక్ష్యం చేసినా, అనారోగ్య బారిన పడ్డ తల్లిని సేవలు చేయకుండా తిట్టడం కొట్టినా వారి కుటుంబ సభ్యుల పైన తగు చర్యలు ఉంటాయని జిల్లా సంక్షేమ అధికారిని కేవీ కృష్ణవేణి హెచ్చరించారు. కౌన్సిలింగ్ అనంతరం వారి కుమారులలో పరివర్తన రావడంతో తల్లిని వంతుల వారిగా నెలకి ఒకరు చొప్పున తీసుకువెళ్లి ఆమెకు సేవలు చేయడంతో పాటు ఆరోగ్య ఖర్చులను సమానంగా భరిస్తామని హామీ పత్రం రాసి ఇచ్చారు. వృద్ధురాలి అంగీకారం మేరకు కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి, వెంకటరెడ్డి, శ్రీకాంత్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజారామ్‌ను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

స్పెషల్ ఫీజుల పేరుతో విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజారామ్ సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి భువనగిరి గణేష్ మండల కేంద్రంలో శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు.పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ విద్యార్థుల నుండి కళాశాల అభివృద్ధికి ప్రభుత్వం నుండి రావాల్సిన డబ్బులు రావడం లేదని, విద్యార్థులు డబ్బులు ఇవ్వాలని , స్పెషల్ ఫీజుల పేరుతో అదనపు ఫీజులు వసూలు చేస్తుండడాన్ని డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఖండిస్తున్నట్టు తెలిపారు. 15 రోజుల కింద ఒక విద్యార్థిని నుండి రూ.8000 వసూలు చేశారని, దీన్ని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు వెళ్లి ప్రశ్నించగా ,తిరిగి ఆ విద్యార్థినికి రూ.4 వేల రూపాయలు తిరిగి ఇచ్చాడని ఇవి నా సొంత డబ్బులు మీకు ఇస్తున్నానని బుకాయించడంతో ప్రిన్సిపాల్ వైఖరి ఏంటో తెలుస్తుందని వివరించారు. అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కిశోర్ నీ స్థాయి మరువకు

- కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు గాదె శోభారాణి

నవతెలంగాణ-రామన్నపేట



రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలను విమర్శించే ముందు నీ అర్హత ఏమిటో ఒక్కసారి చూసుకో గాదారి కిషోర్ అని కాంగ్రెస్ మహిళా విభాగ మండల అధ్యక్షురాలు గాదేశ్ శోభ రాణి ఆరోపించారు.మండలకేంద్రంలో శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ స్థాయిని మరిచి వ్యవహరిస్తున్నారని తెలిపారు.తాను ఇష్టానుసారం మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవిని సైతం లెక్కచేయకుండా రాజీనామా చేసిన ఉద్యమ నాయకుడు, ప్రజల మన్ననలను పొందిన ఒక్క నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అలాంటి నాయకుని పై అనుచిత వాక్యాలు చేయడం సిగ్గుచేటన్నారు.కిషోర్ నీవు మాట్లాడే అసభ్యకరమైన భాషను మార్చుకోవాలని, మరోసారి ఇలాంటి భాషను మాట్లాడితే తగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు.వెంటనే కిశోర్ సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి వెంకట్‌రెడ్డికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

మేమో పోయినది

నేను అనగా బోడ సునీత తండ్రి ఊమ్లా. కుక్కడం ఆవాస ప్రాంతమైన లాక్య తండా నుండి మద్దిరాల మండల కేంద్రానికి ఆటోలో వస్తుండగా పదవ తరగతి మెమో పోయింది కావున దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్ కి సమాచారం ఇవ్వవలసినదిగా కోరుచున్నాము. పోన్ నెం 9010090612 .



'ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని మరోసారి గెలిపించుకుందాం'

నవతెలంగాణ-మర్రిగూడ

వరంగల్ -ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించుకుందామని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షులు నాగవరం శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కస్తూరిబా గాంధీ బాలిక పాఠశాలలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రస్తుత ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉన్న నర్సిరెడ్డి ఉపాధ్యాయుల సమస్యల కోసంనిరంతరం పోరాటం చేస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటును నర్సిరెడ్డి కి వేసి గెలిపించాలని కోరారు..ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కళా శ్రీనివాస్, మండల యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి పున్న కృష్ణయ్య,యు టి ఎఫ్ మర్రిగూడ స్కూలు కాంప్లెక్స్ కన్వీనర్ బి.శ్రీనివాస్,నాగేంద్రమ్మ పుష్పలత, నీలిమ, వేదవతి,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఎన్.జ్యోతి, విజయలక్ష్మి, నాగమణి,కృష్ణవేణి, సునీత, గంజి నిర్మల, జానకమ్మ, వసుమతి,పాల్గొన్నారు.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that is proposing to mortgage her owned schedule mentioned property of **Smt. Pallepu Nirmala W/O Narsimha Rao, R/O Raghunathapalem Village, Mattampalli Revenue Mandal, Suryapet District of Shriram Finance Ltd., Huzurnagar** towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim/charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE PROPERTY

All that House Bearing Door No.10-180/1/A admeasuring 519 Sq. Yards = 435.96 Sq. Mts., with 437 Sq. Fts Ground Floor RCC Roofing with all facilities Situated at Block No.10, Ragunathapalem Grampanchayath and Revenue Limits, within Gramakantam of Raghunathpalem, Mattampalli Revenue Mandal, Suryapet District is bounded as under :-

North: Uppuguruvamma House.
South: Bazar.
East: Thurka venkanna House..
West: Donor own land.

Y. CHANDRA SEKHAR REDDY
Advocate,

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Smt. Parvatham Parwathi, W/o. Anjaneyulu, R/o. Bandameedigudem Village of Shaligouraram Mandal, Nalgonda District** is proposing to mortgage his / her owned schedule property in faovur of **Shriram Finance Ltd., NAKREKAL Branch** towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within five days with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Vacant place to an extent of 200 Sq.yards equivalent to 167.22 Sq.Meters in Sy.No. 34/Da1 and 34/Aa/1 of Anajipuram Revenue village of Mothkur Mandal, Yadadri Bhuvanagiri District and bounded by:-

North: Plot of Gorupally Thirupathi Reddy
South: 12 Feet Road
East: Plot of Sripathi Saidulu
West: Plot of K. Yadamma (Vendor)

M. ESHWAR KUMAR
B.Com., (Hon's.) LL.B.
Advocate,
H.No. 3-1-72, M.R.O. Office Road,
Suryapet, Dist. Cell : 9848198660.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Smt. Peddi Srija, W/o. Pinnapureddy Madhu, R/o. Kattanguru Village and Mandal** is proposing to mortgage his/her owned schedule property in faovur of **Shriram Finance Ltd., NAKREKAL Branch** towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within five days with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing door No. 5-128 (Assessment No. 725) to an extent of 131 Sq. Yards equivalent to 109.52 Sq.Meters having RCC Ground Floor plinth area 286 Sft situated at Kattangur Grampanchayat and Kattangur Mandal, Nalgonda District and bounded by :-

North: House of Yarkala Damayanthi
South: House of Pogula Shankar
East: Bazar
West: House of Pogula Saidulu

M. ESHWAR KUMAR
B.Com., (Hon's.) LL.B.
Advocate,
H.No. 3-1-72, M.R.O. Office Road,
Suryapet, Dist. Cell : 9848198660.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Sri Bataraju Dasaradha, S/o: late Anjaiah, R/o. Lingojigudem Village of Choutuppal Mandal** is proposing to mortgage his/her owned schedule property in faovur of **Shriram Finance Ltd., NAKREKAL Branch** towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within five days with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing door No. 1-84 (South Part) (Assessment No. 92) to an extent of 115 Sq. Yards equivalent to 96.14 Sq.Meters having RCC Ground Floor plinth area 432 Sft situated at Lingojigudem Village, Choutuppal Municipality, Yadadri Bhuvanagiri District and bounded by :- **North:** H.No.1-84 North Part of Bataraju Ganesh
South: 3 Feet wide Lane after house of Bataraju Yadaiah & Venkatesham
East: 4 Feet wide lane after H/o. of Kadari Venkatesham
West: 15 Feet wide Road

M. ESHWAR KUMAR
B.Com., (Hon's.) LL.B.
Advocate,
H.No. 3-1-72, M.R.O. Office Road,
Suryapet, Dist. Cell : 9848198660.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that is proposing to mortgage her owned schedule mentioned property of **Smt.Shaik Jani Begum W/O Babu, R/O H.No.1-95/A, Srinivasa Theater Bazar, Huzurnagar, Huzurnagar Revenue Mandal, Suryapet District** in favour of **Shriram Finance Ltd., Huzurnagar Branch** towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim/charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

All that S.No.223/^A1, 5.No.223/B3, and plot No.6 admeasuring 100 Sq. Yards (Out 277.77 Sq. Yards) equalent 83.61 Sq. Mts. Situated at inside Block No.1, Nagaiah Gudi Area, Huzurnagar Municipality and Revenue Limits, Huzurnagar Revenue Mandal, Suryapet District is bounded as under :-

NORTH: Plot No.1 Vacant land.Plot No.6 Mingumla Narra Kalytani (Vendor) vacant land.
EAST
South : 24 feet Municipality Road.
WEST : Shaganti @ Chaganti Kotaiah, Laxmamma, Mangamma Lands.

Y. CHANDRA SEKHAR REDDY
Advocate,

నేషనల్ ఛాంపియన్ మెజిషీయన్ విజేతకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన కటకం కుమార్, కవిత దంపతులకు చెందిన కుమారుడు , సీఎం మెజిషియన్ గా జాతీయస్థాయిలో నేషనల్ ఛాంపియన్ గా అవార్డు అందుకున్న కటకం నితిన్ కుమార్‌ను జిల్లా పద్మశాలి సంఘం, ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మెమోంటో శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కటకం వెంకటేశం, బేతిరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి బింగి నర్సింహులు, జిల్లా కార్యదర్శి చెన్న నర్సింగరావు , జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఆడెపు బాలస్వామి, జిల్లా ప్రచార కార్యదర్శి గుజ్జ అశోక్ , ఆలేరు పట్టణ అధ్యక్షులు పాశీకంటి శ్రీనివాస్, కందగట్ల నరేందర్, చిట్టిమిళ్ల వెంకటేష్, చింతకింది రాములు, భోగ సంతోష్, బడుగు జహంగీర్, గట్టు రాజు , కటకం సత్యనారాయణ, కటకం మల్లేశం, ఆడెపు పురుషోత్తం, పాశికంటి ఉపేందర్, ఆడెపుభాస్కర్, మచెన కృష్ణ, మంగళపల్లి వెంకటేశం, అమృతంనరసింహులు, కర్నాలనర్సింగరావు, ఎలగందుల యాదగిరి, చింతకింది సిద్ధులు తదితరులు పాల్గొన్నారు .

కార్మికులను ఐక్యం చేయడంలో ఏఐటీయూసీ కీలక పాత్ర

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కార్మికులను ఐక్యం చేయడంలోనూ వారి సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ కీలక పాత్ర పోషిస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్ లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఏఐటీయూసీ ఆఫీస్ బేరర్ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు అక్టోబర్ 31వ తేదీ నుండి నవంబర్ 5వ తేదీ వరకు ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాలు జరుగుతాయని వాటిని జయప్రదం చేయాలి అన్నారు. 1920 అక్టోబర్ 31వ తేదీన ముంబైలో ఏఐటియుసి ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు కార్మికుల సమస్యల పరిష్కారంలో తన పాత్ర పోషిస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు దంతాల రాంబాబు ఆర్గనైజింగ్ కార్యదర్శి గూగు లోతు రాంబాబు శ్యాంసుందర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని యథావిధిగా కొనసాగించాలని వినతి

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని యథావిధిగా కొన సాగించాలని కోరుతూ మోత్కూరు బీజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సబ్ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా మోత్కూరు పాత తాలూకా పరిధిలో గుండాల ఆత్మకూర్ అడ్డగూడూర్ మోత్కూర్. 47 గ్రామపంచాయతీలు 40 సంవత్సరాల నుండి ప్రజలు ప్లాట్లు అమ్మకాలు కొనుగోలు చేస్తుండేవారన్నారు. ఈ మధ్యకాలంలో వ్యవసాయ భూములు మండల రెవెన్యూ కార్యాలయంలో అమ్మకాలు కొనుగోలు జరుగు తుండటంతో సబ్ రిజిస్టర్ కార్యాలయం ను ఆదాయము తగ్గడంతో ప్రభుత్వం సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మార్చాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అతి కొద్ది సొంత భవనాలలో కార్యాలయంలో మోత్కూరు ఒకటిగా ఈ కార్యాలయాన్ని ప్రభుత్వము మారిస్తే ఈ నాలుగు మండలాల ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉన్నది మరియు దీని ఆదాయం పెరుగుటకు పక్కన ఉన్న తిరుమలగిరి మండలాన్ని ఈ ఆఫీసు పరిధిలోకి తెస్తే ప్రభుత్వం ఆశించే ఆదాయము సమకూరావచ్చు కాబట్టి ఈ కార్యాలని ఎటువంటి పరిస్థితుల్లో కూడా మోత్కూరు నుండి మార్చవద్దని ప్రభుత్వం పునరాలోచించుకోవాలని వినతి పత్రంలో కోరారు. ఒకవేళ మారిస్తే మాత్రం బిజెపి పక్షాన ఉద్యమాలు చేయటానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య జిల్లా నాయకులు గౌరీ శ్రీనివాస్ ఏనుగు జితేందర్ రెడ్డి తీగల శ్రీధర్ ఎడ్లరాం అన్న సత్యనారాయణ విజయ్ రెడ్డి నరుకుడు బిందెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-నకిరేకల్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలన సాగిస్తుందని బీజేపీ జిల్లా నాయకులు నకిరేకంటి మొగులయ్య విమర్శించారు. శుక్రవారం మండలంలోని చందుపట్ల, మండలాపురం, గోరింకలపల్లి గ్రామాలలో ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసాను నేటికీ రైతుల ఖాతాలలో జమ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల సాయన్న, మండల అధ్యక్షులు యానాల శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బుడిగ సైదులు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండేటి శ్రీను, మండల ఉపాధ్యక్షులు ఉప్పల నాగరాజు, జిల్లా కార్యదర్శి బండ మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలపై యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైర్

నవతెలంగాణ-మునుగోడు

పేద ప్రజలకు ఎక్కడ ఆపద ఉంటే ఆపద్బాంధవుడు లాగా ఆదుకునే ఆపద్బాంధవుడు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ, సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు మాట్లాడే ముందు నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి , తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడండి లేకుంటే ప్రజలే మీ నాలుకలను తీరుస్తారని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల సైదులు అన్నారు . శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రిపై మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల , గాదరి కిషోర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి, చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు . రాష్ట్రం ఏర్పడిన తర్వాత టీఆర్ఎస్ ప్రభుత్వంలో రెండుసార్లు అధికారంలో ఉండి నల్లగొండ జిల్లాలో చేసిన అభివృద్ధి ఏమీ లేదు కానీ, అధికారంలో ఉండి అందిన కాడికి దోచుకున్నారని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు మీరు చేసిన అరాచకాలకు నల్లగొండ , తుంగతుర్తి ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించిన ఇంకా నీకు సిగ్గు రాలేదు అని మండిపడ్డారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంజి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మీ రాజకీయం కోసం మా జీవితాలతో ఆడుకోవద్దు

నవతెలంగాణ-రామన్నపేట



మన జీవితాలను నాశనం చేసే ఆదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని వ్యతిరేకిస్తూ పార్టీలరహితంగా అఖిలపక్షం, పర్యావరణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తుంటే మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తన రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం మన జీవితాలతో ఆడుకోవద్దని పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జల్లుల పెంటయ్య, కోకన్వీనర్ మహమ్మద్ రెహాన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఉద్యమంలో కలిసి రాకుండా ప్రజా ఉద్యమాన్ని కించపరిచే విధంగా వ్యవహరిస్తూ మరో మారు రాజకీయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ రామన్నపేట మండలంతో పాటు చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి, వెలిమినేడు గ్రామాలకు సంబంధించిన సుమారు పదివేల మంది ఈనెల 23న నిర్వహించిన ప్రజాభిప్రాయ కార్యక్రమానికి విచ్చేసి ఫ్యాక్టరీని ఏర్పాటు చేయొద్దని ముక్తకంఠంతో నినాదించారని తెలిపారు. వచ్చి అభిప్రాయం చెప్పిన వారందరూ ఫెయిడ్ వ్యక్తులని, బిర్యానీ ప్యాకెట్ ఇచ్చి 2వేల రూపాయలు ఇచ్చారని, ఇతర ప్రాంతాలవారని మాజీ ఎమ్మెల్యే చెప్పడం బాధాకరమన్నారు. అక్కడికొచ్చి అభిప్రాయాలు చెప్పిన వాళ్లందరూ మండలానికి చెందిన వారేనన్నారు. ఉద్యమాన్ని నీరుగార్చడానికి ఆయన ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాభిప్రాయ కార్యక్రమానికి రెండు రోజుల ముందు నుండే సొంత ఎజెండాతో తహసీల్దార్, కలెక్టర్‌కు వినతిపత్రాలు ఇచ్చారని విమర్శించారు. ఫ్యాక్టరీ నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంటున్నామని సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం నుండి ప్రకటన వచ్చేంతవరకు ఉద్యమాన్ని నిరంతరం కొనసాగిస్తూనే ఉంటామని తెలిపారు. బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నకిరేకంటి మొగులయ్య, మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య మాట్లాడుతూ ఆదాని- అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని పార్టీ ఆధ్వర్యంలో సంపూర్ణంగా వ్యతిరేకిస్తున్నామని, వెనక్కు తీసుకునే వరకు పోరాటం చేస్తామన్నారు. డ్రైపోర్ట్ వల్ల ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని సంబరపడ్డాం కానీ ఇలా కాలుష్యం వెదజల్లే ఫ్యాక్టరీ పెడతారని అనుకోలేదన్నారు. రాష్ట్రంలోని కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లి ఫ్యాక్టరీ ఏర్పాటును నిలుపుదల చేయడానికి ప్రయత్నిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరు నర్సింహ, జీనుకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్, మహమ్మద్ జమీరోద్దీన్, మీర్జా ఫజల్‌బేగ్, అక్రమ్, గూనిరాజు, గురుకు శివ, కొమ్ము శేఖర్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



మద్యం, మాదకద్రవ్యాలు నిర్మూలించాలని ర్యాలీ

నవతెలంగాణ-నాంపల్లి

అక్రమ మద్యం, గుడుంబా, గంజాయి, మాదకద్రవ్యాలు నిర్మూలించాలని కోరుతూ వకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళలుశు క్రవారంమండలకేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ దేవా సింగ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సంద్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మునుగోడు నియోజకవర్గాన్ని బెల్ట్ షాపులు, గుడుంబా, గంజాయి, ఎలాంటి మాదక ద్రవ్యాలు లేనటువంటి నియోజక వర్గంగా మార్చడమే లక్ష్యంగా మునుగోడు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, అంగిరేకుల పాండు, కోరే యాదయ్య, పెద్దిరెడ్డి సంజీవ రెడ్డి, పానగంటి వెంకటయ్య, బిరుదోజు యాదమ్మ ఎదుల్ల సునీత, లలిత, రజిత, ఏ రెడ్ల నారాయణ రెడ్డి, దండిగ నరసింహ, గుండాల అంజయ్య, ఎస్ కె చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఘన సన్మానం

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో శుక్రవారం నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు మచ్చర్ల ఏడుకొండలు యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ యాదవ్ లను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు సోమర బోయిన సుధాకర్‌యాదవ్ మాట్లాడుతూ జిల్లా లోని అన్నీ మండలాలలో గ్రామాల్లోకమిటీలను ఎన్ను కోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నడ్డిలింగయ్య,కిలారి మురళీకృష్ణయాదవ్, వెంకటేశ్వర్లు, మెండే సైదులు, రావుల శ్రీనివాస్, నడ్డి లక్షమయ్య, రామాంజీయాదవ్, మాజీ సర్పంచ్ విరబోయిన వెంకటయ్య, ముత్యాలు, రేపాకుల సాయికుమార్, శ్రీకాంత్ ఆంజనేయులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తుర్కపల్లి



మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన సోన్నాయిల గణేష్ గురువారంరాత్రి మాధపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న కోడారి లత మల్లేష్‌యాదవ్ మృతుని కుటుం బాన్ని పరామర్శించి రూ. 20వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. అతి చిన్నవయస్సులోనే గణేష్ మృత్యువాత పడడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సోన్నాయిల శంకరయ్య, ఆకుల బాలయ్య,తోడేటి వెంకటేశం, గోనె మధు,ఆనంద్‌చారి, పిడుగు శ్రీను,మేకల లావణ్య సిద్దయ్య సోన్నాయిల రఘు, సోన్నాయిల నర్సయ్య,కర్నాకర్, గోపి,ఉపేంద్ర, పెంటయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

- సోషల్ మీడియా ప్రచారమే తప్పా బీఎల్ఆర్ చేసిందేమీ లేదు
- బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ -మిర్యాలగూడ

మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, భూపాల్ రెడ్డిలపై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడానికి బీఆర్ఎస్ నాయకులు, అడవిదేవులపల్లి మాజీ ఎంపీపీ బాలాజీ నాయక్, హాథీరాం నాయక్, మాజీ సర్పంచ్ ప్రకాష్ నాయక్ రవి నాయక్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల్లో నుంచి ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నల్గొండ జిల్లాలో ఇసుక మాఫియా కాంగ్రెస్ నేతల కనుసన్నలలోనే నడుస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల్లోనూ అభివృద్ధి జరిగిందన్నారు. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ నేతలపై నిరాధార ఆరోపణలు చేయడం తగదన్నారు. డీసీసీ అధ్యక్షుడు శంకర నాయక్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుల జోలికి వస్తే కాంగ్రెస్ నేతలకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. దామరచర్ల మండలం భూఅక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు పై ఆరోపణలు చేయడం తగదన్నారు. ఒక్క ఆధారం ఉన్నా చూపాలన్నారు. ఎమ్మెల్యే బీఎల్ఆర్ సోషల్ మీడియాలో ప్రచారం తప్ప చేసిందేమీ లేదన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ లు రవీందర్ నాయక్, పాచు నాయక్, మిర్యాలగూడ పట్టణ బిఆర్ఎస్ అధికార ప్రతినిధి శ్రీనివాస్ యాదవ్, యువజన విభాగం పట్టణ ప్రధాన కార్యదర్శి సాధినేని శ్రీనివాసరావు, వీర్లపాలెం బీఆర్ఎస్ నాయకుడు వినోద్ నాయక్, ఫయాజ్ పాల్గొన్నారు.

'నిరాధార ఆరోపణలు చేయడం సరికాదు'

నవతెలంగాణ-వేములపల్లి

భూమి కబ్జా చేశానని నిరాధార ఆరోపణలు చేయడం సరైనది కాదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాలికాంతరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రావువారిగూడెంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సర్వేనెంబర్ 83 లో గత సంవత్సరం రెండు ఎకరాలు 23 గుంటలను రికార్డుల ప్రకారం అధికారికంగా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నానన్నారు. కొందరు తనపై కక్ష సాధింపు కోసం భూమిని కబ్జా చేశానని నిరాధార ఆరోపణలు చేస్తూ న్నారన్నారు. భూమికి సంబంధించిన దస్తావేజులన్నీ ఉన్నాయని, వాటి ప్రకారమే భూమి యాజమాన్య హక్కులు పొందానని తెలిపారు. కబ్జాకు పాల్పడినట్లయితే తనపై అధికారులు చర్య తీసుకోవచ్చు అన్నారు.

నీటిశుద్ధి కోసం పూర్తయిన శిక్షణా తరగతులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో నాలుగురోజులుగా జిల్లా ప్రజా పరిషత్ మండల అభివృద్ధి కార్యాలయంలో నాలుగు రోజులపాటు ఆర్డబ్ల్యూఎస్ ఈఈ కర్నాకర్ ఆధ్వర్యంలో నీటిశుద్ధి కోసం శిక్షణా తరగతులను అధికారులు నిర్వహించారు. మండల అభివృద్ధి కార్యాలయాలలో జిల్లావ్యాప్తంగా 17 మండలాలలో, నాలుగు విడతల్లో నాలుగు రోజుల శిక్షణ తరగతులు జరిగాయి. గ్రామాల్లో వాటర్ మెన్, కారోబార్, మల్టీ పర్పస్ వర్కర్స్ కు నీటి శుద్ధత గురించి, పైప్లైన్ లీకేజీలు అరికట్టడం గురించి, సింగల్ ఫేస్ త్రీ ఫేస్ మోటర్ రిపేర్లు , హ్యాండ్ పంపు రిపేర్లు, మైనర్ రిపేర్లు సొంతంగా చేసుకోవడం మరియు మేజర్ పేర్లు గుర్తించడం గురించి శిక్షణ ఇచ్చారు. ఆలేరు, మోట కొండూరు మండలాలకి శిక్షణ ముగింపు శిబిరాన్ని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే మాట్లాడారు. గ్రామాల్లో మంచినీటి వ్యవస్థను బలోపేతం చేస్తూ శుద్ధత కలిగిన నీటిని సరఫరా చేయడం,పైపులైన్ రిపేర్లు త్వరితగతిన అరికడుతూ ప్రజలకు మంచినీటిని సరఫరా చేయాలని సూచించారు. సమావేశంలో జెడ్పీ సీఈఓ, మిషన్ భగీరథ ఎస్ఈ కృష్ణయ్య ఈఈ కర్నాకరన్, ఆలేరు మండల్ స్పెషల్ ఆఫీసర్, ఆలేరు మండల అభివృద్ధి అధికారి సత్య ఆంజనేయ ప్రసాద్, మోటకొండూరు, ఇతర మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, మిషన్ భగీరథ ఎస్ఈలు పాల్గొన్నారు.

ప్రజలకు ఉపయోగ పడే ప్రభుత్వ భవన నిర్మాణాలు చేపట్టాలి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

ప్రభుత్వ స్థలంలో ప్రజలకు ఉపయోగ పడే ప్రభుత్వ భవన నిర్మాణాలు చేపట్టాలని 10వ వార్డు ప్రజలు కోరారు. యాదవ కాలనిలో ట్యాంక్ పక్కన వార్డులో ఉన్న ప్రభుత్వ స్థలంలో గ్రామానికి చెందిన సుతారి యూనియన్ భవన నిర్మాణం చేపట్టే ప్రయత్నం చేయగా తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయాలలో పిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆర్ఐ గోపి స్థలంలో మున్సిపల్ సిబ్బందితో కలిసి పంచనామా చేశారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు ఉపయోగ పడేలా బస్తీ దవాఖాన, గ్రంథాలయం, ఓపెన్ జిమ్, పార్క్ లాంటి నిర్మాణాలు చేపట్టాలని ప్రజలు కోరారు. ఈ విషయాన్ని అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవాలన్నారు. ముందుగా స్థలాన్ని మున్సిపాలిటీ స్వాధీనం చేసుకోవాలనే ఒప్పంద పత్రంపై రెవిన్యూ అధికారుల సమక్షంలో గ్రామస్తులు సంతకం చేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ సిబ్బంది కొత్త మధు, రఫీ గ్రామస్తులు కోడి నాగరాజు, చెరుకుపల్లి నాగరాజు, ఉపేందర్, లోడంగి నాగరాజు, దాసరి శంకర్, మామిళ్ళ నాగరాజు, టంగుటూరి నాగమ్మ, బొల్లం రాము, చెరుకుపల్లి తిరుపతమ్మ లయరి మల్లమ్మ తదితరులు ఉన్నారు.

సాగర్ సిమెంట్స్‌లో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని సాగర్ సిమెంట్స్ పరిశ్రమలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎం వి రమణ మూర్తి ప్రారంభించారు. ఈ శిబిరంలో కార్మికులు, యువకులు రక్తదానానికి ముందుకు వచ్చారు. సేకరించిన 90 యూనిట్ల రక్తాన్ని నల్గొండ రెడ్రోస్ సొసైటీకి అందించినట్లు పరిశ్రమ ప్రతినిధులు తెలిపారు. ఈకార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీలక్ష్మి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

దిరావత్ సైదులు మృతి పార్టీకి తీరనిలోటు

నవతెలంగాణ-చిలుకూరు

మాజీ సర్పంచ్ దీరావత్ సైదులు మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ మండల అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామాచారి అన్నారు. శుక్రవారం మండలంలోని శీతల తండా గ్రామ మాజీ సర్పంచ్ దీరావత్ సైదులు అనారోగ్య కారణంతో మృతి చెందగా.. భౌతికాయానికి నివాళు లర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దొడ్డ సురేష్, బట్టు శివాజీ, తాళ్లూరి శ్రీను, అంబాల రాంబాబు, బట్టు దూదియా , శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తిరుమలగిరి

రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు తిరుమలగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు గంట లక్ష్మణ్ ఉపాధ్యక్షులు గంట సందీప్ మాలమహానాడు నాయకులు మద్దెల ప్రభుదాస్, గంట యాకూబ్ చింతపల్లి శేఖర్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామంలో నూతనంగా మాల మహానాడు కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారుడు మెడీఢ శీను, గ్రామ శాఖ అధ్యక్షులు బలిక నాగేష్, ఉపాధ్యక్షులు గుండ్ల అశోక్,మెడీఢ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి మేడే శాంతయ్య కార్యదర్శి గుండ్ల భాగ్యయ్య, కోశాధికారి బలిక రమేష్, కార్యవర్గ సభ్యులు మరియు మాల మహానాడు నాయకులు మేడే దావీద్, మెడీఢ సందీప్, మేడే ప్రిన్స్, యేసు, గుండ్ల ప్రశాంత్ ఎన్నికయ్యారు.

వ్యక్తిగత శుభ్రతపై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్థానిక సబ్ సెంటర్ డాక్టర్ యుగంధర్ వ్యక్తిగత శుభ్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు లేనిపక్షంలో వైరల్ ఫీవర్ సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయని సూచించారు. ప్రతి ఒక్కరు చేతులు శుభ్రం చేసుకొని ఆహారాన్ని సేవించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆనంద ఉపాధ్యాయులు మల్లయ్య అనిత పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

నవతెలంగాణ-కట్టంగూర్

కస్తూరిబా విద్యార్థినులకు నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని మండల ప్రత్యేక అధికారి వి. కోటేశ్వరరావు సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటశాలను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆరోగ్య ఉప కేంద్రాలను ఎప్పటికప్పుడు సమీక్షించి విష జ్వరాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని మండల వైద్యాధికారి శ్వేతకు సూచించారు. కట్టంగూర్ లో శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని పంచాయతీ కార్యదర్శి అశోక్ సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్, పంచాయతీ రాజ్ జమీల్, ఆర్డబ్ల్యూఎస్ నవీన్, ఏపిఎం సైదులు, ఏపీవో రామ్మోహన్ ఉన్నారు.

సీపీఐ(ఎం) 8వ మండల మహాసభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-వలిగొండ

ఈనెల 29వ తేదీన మండలకేంద్రంలోని దేవిశ్రీగార్డెన్‌లో నిర్వహించిన సీపీఐ(ఎం) 8వ మండల మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగిస్వామి గురువారం ఒక ప్రకటనలో కోరారు.మండల మహాసభకు మండలవ్యాప్తంగా ఎంపిక చేయబడిన 200 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని, ఈ మహాసభల జయప్రదం కోసం అందరూ ఆర్థిక, హార్థిక సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.సీపీఐ(ఎం) మూడేండ్లకాలంలో అనేక ప్రజాఉద్యమాలను నిర్వహించిందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుపోవడమే కాకుండా గ్రామీణ స్థాయిలో నిరసనలు ఆందోళనలను నిర్వహించిందన్నారు.మండలవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్ల సమస్య, ఆర్టీసీ బస్సుల సమస్య లాంటి వాటిపై పోరాడి ఫలితాలను సాధించిందని పేదలకు రేషన్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు లాంటి సమస్యలపై పోరాటాలు నడిపిందన్నారు.

ఆలేరుటౌన్ : ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామంలోని కేబీఆర్.గార్డెన్‌లో శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న సీపీఐ(ఎం) ఎనిమిదవ మండల మహాసభ విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి దూపటి వెంకటేశ్ కోరారు.శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ హాజరుకానున్నట్టు చెప్పారు.

భారతమ్మ మృతిపట్ల సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డుకు చెందిన చామల భారతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట కౌన్సిలర్లు చౌగోని అఖిల-లక్ష్మణ్, యాసారపు లక్ష్మి-వెంకన్న వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, కొండ వెంకన్న, లింగాల వెంకన్న, చౌగోని కర్ణాకర్ ఉన్నారు.

సోమమ్మ మృతిపట్ల సంతాపం

నవతెలంగాణ-చింతపల్లి

మండల పరిధిలోని కుర్మేడు గ్రామంలో బన్నె సోమమ్మ మృతిచెందింది. సోమమ్మ మృతదేహాన్ని శుక్రవారం మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం సందర్శించి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరంకుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచ్ కుర్మేటి బజారు,మాల్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గౌని జంగయ్య,గీత కార్మికుల అధ్యక్షుడు గౌని రవి, మాజీ ఎంపీటీసీ పొగాకు సోమప్ప, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కురుమేటి రామకృష్ణ, పొలమోని శేఖర్, అనంతుల వెంకటయ్య, ఏకుల జంగయ్య, ముద్దం శేఖర్,బుర్రి యాదయ్య, చికొండ లాలయ్య, మురళి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గాదరి కిశోర్‌ని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు

నవతెలంగాణ-శాలిగౌరారం

తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్‌ని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదని శాలిగౌరారం బీఆర్ఎస్‌వి మండల అధ్యక్షులు మహేశ్వరం వెంకన్న శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం మలి దశ ఉద్యమంలో వందల కేసులు పెట్టుకొని ఉద్యమంలో తనకంటూ పాత్ర పోషించారని పేర్కొన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి తుంగతుర్తి ప్రాంతాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసిన ఘనత గాదరి కిషోర్ కుమార్ దే అని పేర్కొన్నారు. అమలు కానీ హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. దొంగలను ప్రజలు నమ్మరని రాబోయే స్థానిక ఎన్నికలో ప్రజలు కాంగ్రెస్‌కి తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు.

క్రైస్తవ పుస్తక ప్రదర్శన

నవతెలంగాణ-సూర్యాపేట

లెమేన్ ఇవాంజెలికల్ ఫెలోషిప్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బ్యూటిఫుల్ బుక్స్ క్రైస్తవ పుస్తక ప్రదర్శనను జిల్లా పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ప్రారంభించి మాట్లాడారు. ప్రారంభోత్సవానికి రేవ డాక్టర్ ఎం ప్రభుదాస్, బిషప్ సిహెచ్ సల్మాన్ రాజ్, రేవ డా పి జాన్ మార్క్, రావడం ఎంతో సంతోషకరమైన విషయం అని అన్నారు. ఈ పుస్తక ప్రదర్శన 25 నుండి 29 వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్, నియోజకవర్గ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా జలగం జేమ్స్, జిల్లా ఉపాధ్యక్షులు బిషప్ ముల్లంగి జాకబ్ రాజు, పాస్టర్ జె. రాజా బాబు, పాస్టర్ జె. వై. వి. రమేష్ బాబు, రెవ. డా. సాయిని జాకబ్, పాస్టర్ కరుణాకర్, పాస్టర్ నకిరేకంటి దేవదాస్, రెవ. డా. పంది మార్క్, చివ్వేంల మండల అధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్, దైద రవి కుమార్, రూరల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల క్రిస్టోఫర్, పద్మారావు, పాస్టర్ దయాకర్ పాల్గొన్నారు.

'బీజేపీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలి'

నవతెలంగాణ-తిరుమలగిరి

బీజేపీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆ పార్టీ జిల్లా సభ్యత్వ కన్వీనర్ మర్రి మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సంస్థాగత సభ్యత్వ నమోదు సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. అనంతరం సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా ప్రధాన కార్యదర్శి కాప రవికుమార్,కో కన్వీనర్ మల్లెపాక సాయిబాబా,కూరాకుల వెంకన్న, తిరుమలగిరి మండల టౌన్ అధ్యక్షులు మరియు కౌన్సిలర్ చిరబోయిన హనుమంతు యాదవ్, రూరల్ అధ్యక్షులు బంగారు రాజు, ప్రధాన కార్యదర్శి బొల్లు మల్లయ్య, జిల్లా నాయకులు మేడబోయిన యాదగిరి,ఇమ్మడి వెంకటేశ్వర్లు,కొండ సోమయ్య, నిర్మల మల్లయ్య, రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-చివ్వెంల

కస్తూరి ఫౌండేషన్ సహకారంతో తెలంగాణ యువజన సంఘం ఆధ్వర్యంలో మండలంలోని బండమీది చందుపట్లలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టేషనరీ, డిక్షనరీ, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు, కస్తూరి ఫౌండేషన్ ప్రతినిధులు రామకృష్ణ, మహేష్ హాజరై మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులు అని, భవిష్యత్తని తరగతి గదిలోనే నిర్మాణం అవుతుందని, విద్యార్థులు చదివును ఇష్టపడి చదవాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల తెలంగాణ యువజన సంఘము అధ్యక్షులు చెరుకు నగేష్, గౌరవ సలహాదారు గుద్దేటి చిన్న వెంకన్న, భూక్యా వెంకన్న, కోడి రవి, మధుసూదన్ , నాగరాజు, కోడి లక్ష్మణ్, కెసిఆర్ బయ్యా, ముక్కంటి, మల్లేష్, ఉపాధ్యాయులు గురు మూర్తి, రామ్మూర్తి, అరుణ శ్రీ, యాదయ్య పాల్గొన్నారు.

కాటన్ మిల్లుర్లపై చర్యలు తీసుకొవాలని వినతి

నవతెలంగాణ-చింతపల్లి

మండలంలోని కాటన్ మిల్లర్లు సీసీఐ ద్వారా పత్తి కొనకుండా రైతులను మోసం చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో ఎస్పీ శరత్‌చంద్రపవార్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు శివర్ల రమేశ్ మాట్లాడుతూ రైతులు ప్రశ్నిస్తే 'మీకు నచ్చిన చోట అమ్ముకోండి మేము సీసీఐ ద్వారా కొనడం జరగదు మీకు దిక్కన్నచోట చెప్పుకోండి' అని బెదిరింపులకు పాల్పడుతున్నట్టు ఎంతో మంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రైతులను మోసం చేసి భయభ్రాంతులకు గురిచేసి వేధిస్తున్న కాటన్ మిల్లర్ల పై విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో గాదరి జంగయ్య, గొడుగు శ్రీను తదితరులు ఉన్నారు.

'చలోహైదరాబాద్'కు తరలివెళ్లిన మున్సిపల్ కార్మికులు

నవతెలంగాణ-భువనగిరి

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ ఎంప్లాయిస్ శుక్రవారం చలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమానికి భువనగిరి మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ తరలివెళ్లారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మాయ కృష్ణ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ఏండ్ల తరబడి మున్సిపల్ వార్డులలో శుభ్రం చేస్తూ ప్రజలకు వాళ్ల ప్రాణాలను లెక్క చేయకుండా ప్రజల కాపాడుతున్నారన్నారు.ధరలకు అనుగుణంగా జీతాలు ఇవ్వడం లేదన్నారు.కొత్త ప్రభుత్వం కాంగ్రెస్ వచ్చి సంవత్సరం అవుతున్న కార్మికులకు ఎన్నికలలో హామీ ఇచ్చిన ప్రకారంగా హామీ ఇవ్వడం జరిగిందన్నారు.తరలిన వారిలో పూదరిరామచందర్, బట్టు కొండయ్య, సిద్ధంకి శంకర్‌బాబు, రేణుక, సత్యమ్మ ,యాదమ్మ, వరమ్మ, శాంతమ్మ, లక్ష్మీనర్సమ్మ, రాము, మల్లేశం ఉన్నారు.

దశాబ్ద ఉత్సవాలను జయప్రదం చేయాలి

భువనగిరి : రాష్ట్ర సేవాదళ్ ఆధ్వర్యంలో నవంబర్ 20న గాంధీభవన్ రాష్ట్రవ్యాప్తంగా పదివేల మందితో నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాలను సేవాదళ్ కార్యకర్తలు విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జి రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షులు మహంకాళి దాసు విజ్ఞప్తి చేశారు .శుక్రవారం స్థానిక రహదారి బంగ్లా ఆవరణలో లో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ సేవా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ శ్రీనివాస్‌రెడ్డి,పీసీసీ జనరల్ సెక్రెటరీ ప్రమోద్ కుమార్, భువనగిరి టౌన్ అధ్యక్షులు కూర వెంకటేష్, యాదాద్రి జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, జనగాం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ వాజిద్, మహిళా అధ్యక్షురాలు కాలియా స్వాతి, కాంగ్రెస్ సేవాదళ్ మహిళా జిల్లా అధ్యక్షులు చప్పుడు శిరీష, ఉమారాణి, బ్లాకు అధ్యక్షులు నర్సింహ, వేషాల రాజు, యాదగిరిగుట్ట ప్రెసిడెంట్ రాజేష్, తుర్కపల్లి ప్రెసిడెంట్ నర్సింహ, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కోదాడరూరల్ కోదాడ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తమ్మర బండపాలెంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఆర్ పద్మ, కూచిపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో సూర్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ బుడిగం నరేష్, డైరెక్టర్లు, సీఈఓ మంద వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.